# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

గుంటూరు - గురువారం 12 ఫిబ్రవరి 2026 | సంపుటి: 10 | సంచిక: 40 | పేజీలు: 8+4 | వెల: రూ.5





GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం..

# 24 అజెండా అంశాలకు ఆమోదం



**అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై.. 24 అజెండా అంశాలపై చర్చించి ఆమోదం తెలిపింది. నీటి పారుదలశాఖలో 7,189 నిర్వహణ పనులకు పరిపాలనా ఆమోదం లభించింది. భూముల బదిలీకి సంబంధించి చట్ట సవరణ ముసాయిదా బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో వెయ్యి చదరపు గజాల వరకూ క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును మరో ఆరు నెలలు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పరచుకున్న ఆక్రమణల క్రమబద్ధీకరణ దరఖాస్తుల గడువును 30-06-2026 వరకు పొడిగించేందుకు క్యాబినెట్ ఆమోదించింది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం కీసరపల్లి గ్రామంలోని సర్వే నం.29/8లోని 3.84 ఎకరాల భూమిని ''కస్టమ్స్ (ప్రివెంటివ్) కమిషనరేట్ కార్యాలయం, నివాస గృహాల నిర్మాణం'' కోసం ఉపయోగించేందుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీవోలో మార్పు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో 45.60 ఎకరాల ప్రభుత్వ భూమిని చీ=జుణాకు కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపన కోసం కేటాయించే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. నంద్యాల జిల్లాలో 1500 ఎకరాల భూమిని 250 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్ట్ కోసం చీ=జుణాకి కేటాయించనున్నారు. ఎకరాకు ఏటా రూ.31,000 లీజ్ చెల్లించే ప్రతిపాదనకు క్యాబినెట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్ ఏఐ లివింగ్ ల్యాబ్స్ ప్రారంభానికి, తిరుపతిలో ప్రాణ కోసం డిజాస్టర్ రికవరీ సెంటర్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

# స్వర్ణాంధ్ర @ 2047 విజన్ లక్ష్యం



## ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు

సంక్షేమ పథకాల అమలులో డిజిటల్ విధానం

బలహీన వర్గాలు, మహిళల అభ్యున్నతికి కృషి

అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నాం

యువతకు ఉద్యోగాల కల్పనగా పనిచేస్తున్నాం

పేదల కోసం యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్

అసెంబ్లీలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ, మనంప్రత్యేక ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభం అయ్యాయి. ఏపీలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. విభజన సమస్యలతో పాటు వారసత్వంగా వచ్చిన ఆర్థిక కష్టనష్టాలతో ప్రభుత్వం పాలన ప్రారంభించిందని, విభజన తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం చేసిన అభివృద్ధిని గత పాలకులు ధ్వంసం చేశారని గవర్నర్ అన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేయడంతో అభివృద్ధి ఆగిపోయింది. ఆర్థిక పరమైన ఇబ్బందులు పెరిగాయి. మౌలిక వసతులైన విద్యుత్, సాగునీరు, రహదారులు లాంటి రంగాల్లో అభివృద్ధి కుంటుపడిందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుతోందని తెలిపారు. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల చొప్పున 46.86 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతోందని వివరించారు. దీపం 2.0 పథకం ద్వారా 1.08 కోట్ల మంది పేద కుటుంబాలకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని పేర్కొన్నారు. బలహీన వర్గాలు, మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో డిజిటల్ విధానం తీసుకొచ్చామని చెప్పారు. అన్న క్యాంటీన్లతో పేదల ఆకలి తీరుస్తున్నామన్నారు. ప్రస్తుతం 205అన్న క్యాంటీన్లు నిర్వహిస్తున్నామని, త్వరలో మరిన్ని ప్రారంభిస్తామన్నారు.

ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు...

స్వర్ణాంధ్ర 2047 విజన్ ద్వారా ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గవర్నర్ తెలిపారు. గిరిజన వర్గాల అభివృద్ధికి ప్రత్యేక

...మిగతా 2లో

# హస్తందే హవా!

## మున్సిపల్ ఎన్నికల్లోనూ లోకల్ బాడీ ఫలితాలే రిపీట్ ● వెల్లడిస్తున్న ఎగ్జిట్ పోల్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** చెదురుమదురు ఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ ఓటర్లు తండోపతండాలుగా పోలింగ్ బూత్‌లకు తరలి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. దానితో 75.88 శాతం ఓటింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటలకు

...మిగతా 2లో

# మున్సిపాలిటీల్లో 73.01% కార్పొరేషన్లలో 77.36%

## పుర పోలింగ్ ప్రశాంతం



గతంతో పోలిస్తే భారీగా పెరిగిన పోలింగ్

వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించిన ఎన్నికల సంఘం

రేపు కౌంటింగ్, 16న ఛైర్మన్, మేయర్‌ల ఎన్నిక







**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం బ్యూరో):** రాష్ట్రవ్యాప్తంగా 11 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ బుధవారం ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు మినహా మిగతా అన్ని చోట్లా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో 73.01 శాతం పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో అత్యధికంగా 91.91 శాతం అత్యల్పంగా నల్లగొండ జిల్లా నందికొండ మున్సిపాలిటీలో 59.68 శాతం నమోదైంది. ఇక మున్సిపల్ కార్పొరేషన్లలో అత్యధికంగా నల్గొండ కార్పొరేషన్‌లో 77.36 శాతం, అత్యల్పంగా నిజామాబాద్‌లో 59.12 శాతం నమోదైనట్లు బుధవారం రాత్రి ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు. కొన్ని చోట్ల అధికార కాంగ్రెస్ బీఆర్ఎస్, మరికొన్ని చోట్ల కాంగ్రెస్ బీజేపీ, ఇంకొన్ని చోట్ల బీఆర్ఎస్ బీజేపీ నేతల మధ్య తోపులాటలు జరిగాయి. పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలోని మొత్తం 2,981 వార్డుల్లో పోలింగ్ జరిగింది. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల సంఘం 8203 పోలింగ్ కేంద్రాలు, 16031 బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేసింది. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా సాయంత్రం వరకు ఓటర్లు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ముందుగా మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్ మధ్యాహ్నానికి పుంజుకుంది. ఓటర్లు తమ నిర్ణయాన్ని బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తం చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం ఇచ్చారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆయా వార్డులు, డివిజన్లలో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ అనుచరుల సాయంతో ఓటర్లను రవాణా సదుపాయం కల్పించి

...మిగతా 2లో

# వైకాపా కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## పవన్ కల్యాణ్



**అమరావతి:** వైకాపా కుట్రల పట్ల తెదేపా, జనసేన, భాజపా సభ్యులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. అసెంబ్లీ వాయిదా పడిన అనంతరం కమిటీ హాల్‌లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా విధ్వంస కుట్రలను ఈ సందర్భంగా పవన్ లేవనెత్తారు. మతాన్ని రాజకీయంగా వాడుకోవాలని వైకాపా చూస్తోందన్నారు.

**సభలో మాట్లాడే కంటెంట్ ముఖ్యం: పయ్యావుల**

సభలో ఎంతసేపు మాట్లాడామనే దానికంటే.. కంటెంట్ ఎంత మాట్లాడామనేదే ముఖ్యమని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. దావోస్‌లో సీఎం, తాను కలిసే ప్రతి సంస్థపై ముందస్తుగా కసరత్తు చేశామని చెప్పారు. 7 నిమిషాల్లో ప్రతి అంశాన్ని సీఎం వివరించి సమావేశాలను ముగించేవారన్నారు. తక్కువ సమయంలో ఎక్కువమంది పారిశ్రామికవేత్తలను సీఎం కలవగలిగారని చెప్పారు. ఆయన స్ఫూర్తితో సభ్యులు కూడా సభలో ఎక్కువ విషయం చెప్పగలగాలన్నారు.


కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడి రాజసం



3




## సింగరేణి ఎండీగా జ్యోతి బుద్ధ ప్రకాశ్

● జీహెచ్ఎంసీ కమిషనర్‌గా కర్ణన్ కొనసాగింపు

2




# జనగణమనకు ముందు వందేమాతరం ఆలపించాలె



ఆరు చరణాలను.. 3 నిమిషాల 10 సెకన్లలో పాడాలె

జాతీయ గీతం, గేయం ఆలాపనకు అంతరాయం కలిగించినా.. అగౌరవ పరిచినా.. మూడేండ్ల జైలు శిక్ష

కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు

**ఢిల్లీ, ఫిబ్రవరి 11:** అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించాలని కేంద్రం పేర్కొంది. ఈ మేరకు బుధవారం కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కొత్త నిబంధలను అమల్లోకి తెచ్చినట్లు వెల్లడించింది. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో అందరూ లేచి నిలబడాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

...మిగతా 2లో

# ఆమె మాట నచ్చలేదు.. అందుకే సుంకాలు పెంచిన

## స్విట్జర్లాండ్ నేతపై ట్రంప్ వ్యాఖ్యలు



**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై సుంకాలు విధిస్తోన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. స్విట్జర్లాండ్‌పై టారిఫ్ లు పెంచడం వెనక విచిత్రమైన కారణాన్ని చెప్పారు. ఆ దేశానికి చెందిన ఒక నేత మాట్లాడిన తీరు తనకు నచ్చలేదని.. అందుకే అదనంగా మరో తొమ్మిది శాతం పెంచానని చెప్పారు. ఒక మీడియా సంస్థకిచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. 'స్విట్జర్లాండ్‌పై 30 శాతం టారిఫ్లు విధించాను. అది మొత్తం చాలా తక్కువ. సుంకాల విధింపు తర్వాత నాకు

...మిగతా 2లో

# అమెరికా.. పాక్‌ను టాయిలెట్ పేపర్ కంటే హీనంగా చూసింది

## పాకిస్తాన్ రక్షణ మంత్రి ఆసిఫ్ ఖవాజా వెల్లడి



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11:** తమ దేశం పట్ల అమెరికా చూపుతున్న వైఖరిపై పాకిస్థాన్ రక్షణమంత్రి ఆసిఫ్ ఖవాజా పలు వాస్తవాలు వెల్లడించారు. అమెరికా తన రాజకీయ ప్రాధాన్యాలు, అవసరాలు, వ్యూహాత్మక ప్రయోజనాల కోసం తమ దేశాన్ని వాడుకొందని అన్నారు. తర్వాత తమను టాయిలెట్ పేపర్ కంటే ఘోరంగా తీసిపారేసిందన్నారు. అఫ్గానిస్థాన్ విషయంలో 1999 తర్వాత అమెరికాతో చేతులు కలపడం తాము చేసిన పెద్ద తప్పిదమని అన్నారు. దీనివల్ల దేశం చాలా నష్టపోయిందని.. దాని పర్యవసానాలను ఇప్పటికీ అనుభవిస్తోందని వాపోయారు. 1999లో అప్పటి పాక్ సైన్యాధిపతి జనరల్

...మిగతా 2లో

# స్వర్ణాంధ్ర @ 2047 విజన్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణ అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. మైనార్టీల సంక్షేమానికి కీలక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. యువతకు ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. పేదల కోసం యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకొచ్చామని చెప్పారు. రూ.25 లక్షల వరకు ప్రతీ కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించామన్నారు. ఏపీని డ్రగ్స్ ఫ్రీ స్టేట్గా మార్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**గత 19 నెలల కాలంలో రాష్ట్రాన్ని గడిలో పెట్టింది...**

2024లో రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసే బాధ్యతను కూటమికి ప్రజలు అప్పజెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో కూటమి పాలన సాగిస్తోంది.

గత 19 నెలల కాలంలో రాష్ట్రాన్ని పునర్నించి గాడిలో పెట్టింది.

సూపర్ సిక్స్ సహా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు రీస్టార్ట్ అయ్యాయి. తొలి 9 నెలల కాలంలో దిద్దుబాటు చర్యలు, పాలసీలు వ్యవస్థల పునరుద్ధరణ వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఏడు శ్వేత పత్రాలను విడుదల చేసి పారదర్శకమైన పాలనను కూటమి ప్రభుత్వం చేపడుతోందని, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో పాలన సాగిస్తోందని, పది సూత్రాలను నిర్దేశించుకుని సుపరిపాలనను ప్రజలకు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, అభివృద్ధిని సంక్షేమం సమతూకంగా పరిపాలన సాగిస్తోందని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు.. భూసేకరణ షురూ..

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది.

మూసీ అభివృద్ధికి భూసేకరణ ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్లు పరిధిలో భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు అధికారులు. హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు.

సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు ప్రక్రియ ప్రారంభమైంది.

భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఆయా యజమానులు తమ హక్కుల పత్రాలు(పట్టాలు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు) నిర్దేశిత సమయంలో సమర్పించాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఏమైనా అభ్యంతరాలుంటే నిర్ణీత సమయంలో తెలియజేయాలని అధికారులు సూచించారు. ర్వే నంబర్లు, గ్రామాల వారీగా పూర్తి జాబితాను కూడా ప్రకటించారు. 2013 నిబంధనల ప్రకారం.. ఈ భూసేకరణ ప్రక్రియను అధికారులు చేపట్టనున్నారు.

హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాల పరిధిలో మూసి అభివృద్ధి పనులు దశలవారీగా కొనసాగనున్నాయి. మొత్తం గండిపేట నుంచి గౌరెల్లి వరకు సుమారు 55 కిలోమీటర్ల పరిధిలో, 14 మండలాలు, 46 గ్రామాల్లో మూసీ అభివృద్ధి జరగనుంది.



## జనగణమనకు ముందు వందేమాతరం ఆలపించాలె

(మొదటి పేజీ తరువాయి)

అంతే కాకుండా పౌరపురస్కారాలు ఇచ్చే సమయంలో, రాష్ట్రపతి హాజరయ్యే అన్ని కార్యక్రమాల్లో వందేమాతరం ఆలపించాలని నిబంధన పెడుతున్నట్లు తెలిపింది. అయితే, సినిమా హాళ్లలో దీనిని ప్రదర్శించాల్సిన అవసరం లేదని నిబంధనల్లో పేర్కొంది. జాతీయ గీతం, గేయం పాడుతుండగా.. అంతరాయం కలిగించేవారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని చెప్పింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం అంతరాయం కలిగించే వారికి గరిష్ఠంగా మూడేండ్ల జైలుశిక్ష విధించనున్నారు. దేశ వ్యాప్తంగా 'వందేమాతరం' 150వ వార్షికోత్సవాలు జరుగుతోన్న నేపథ్యంలో ఈ తాజా ఉత్తర్వులు వచ్చాయి. అందులో ఆరు చరణాలను పాడాలని కేంద్రం పేర్కొంది. వాటిని 3 నిమిషాల 10 సెకన్లలో ఆలపించాలి.




# నేడు భారత్ బంద్..

## రవాణా, బ్యాంకింగ్ సర్వీసులకు అంతరాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11:** దేశవ్యాప్తంగా నేడు సార్వత్రిక సమ్మె జరుగనుంది. సమ్మెకు 10 ప్రధాన కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. పలు రైతు సంస్థలు కూడా మద్దతు ప్రకటించాయి. పలు రైతు సంస్థలు మద్దతు ప్రకటించాయి. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కార్మిక సంఘాలు ఈ పోరాటానికి పిలుపునిచ్చాయి. ప్రస్తుతం ఉన్న 29 కార్మిక చట్టాల స్థానే 2025 నవంబర్లో కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన నాలుగు కొత్త కార్మిక కోడ్లు వివాదాస్పదంగా మారాయి. ఇవి కార్మికులపై ప్రతికూల ప్రభావం చూపించనున్నాయని, ఇందువల్ల ఉద్యోగ భద్రత తగ్గిపోతుందని, ఉద్యోగులను తొలగించడం యజమానులకు తేలికవుతుందని కార్మిక సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. ప్రైవేటీకరణ, వేతనాల్లో వృద్ధి లేకపోవడం, సామాజిక భద్రత కొరవడటం జరుగుతుందని చెబుతున్నాయి. మరోవైపు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై రైతు సంఘాలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఒప్పందం దేశీయ వ్యవసాయరంగాన్ని దెబ్బతీస్తుందని చెబుతున్నాయి. దేశవ్యాప్త బంద్లో సుమారు 30 కోట్ల మంది కార్మికులు భాగస్వాములు కానున్నట్టు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్ తెలిపారు. ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ, ఏఐయూటీయూసీ, టీయూసీసీ, ఎస్ఈడబ్ల్యూఏ, ఏఐసీసీటీయూ, ఎల్పీఎఫ్, యూటీయూసీలు ఈ బంద్లో పాల్గొంటున్నాయి. సంయుక్త కిసాన్ మోర్చా, ఆల్ ఇండియా కిసాన్ సభ సహా పలు రైతు సంఘాలు బంద్కు మద్దతు ప్రకటించాయి.



## ఆమె మాట నచ్చలేదు.. అందుకే సుంకాలు పెంచిన

(మొదటి పేజీ తరువాయి)

ఒక ఎమర్జెన్సీ కాల్ వచ్చింది. ఆ దేశ ప్రధాని కాల్ చేశారని అనుకున్నాను, కానీ అది స్విస్ ఫెడరల్ కౌన్సిల్ సభ్యురాలైన కరిన్ కెల్లర్ సట్టర్ నుంచి. అప్పుడు ఆమె మాట్లాడిన తీరు నాకు నచ్చలేదు. 'సర్.. మాది చాలా చిన్నదేశం. ఈ సుంకాలు మేం భరించలేం' అని అన్నారు. మీది చిన్నదేశమే అయినా అమెరికాతో జరుపుతోన్న వాణిజ్యంలో 42 బిలియన్ డాలర్ల మిగులు ఉందని చెప్పాను. అయినా మాది చిన్నదేశం అంటూ ఆమె పదేపదే అదే మాట చెప్పారు. నాకు ఆమె మాట్లాడిన తీరు నచ్చలేదు. అందుకే సుంకాలు తగ్గించడానికి బదులు.. 30 శాతం నుంచి 39 శాతానికి పెంచాను. ఎలాంటి సుంకాలు చెల్లించకుండా మా దేశానికి స్విస్ ఉత్పత్తులను ఎగుమతి చేస్తోంది'' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. కొన్నివారాల క్రితం కూడా దావోస్ వేదికగా ఈ ఐరోపా దేశాన్ని ఉద్దేశించి ట్రంప్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు.

# జయ హో.. పాట పాడుతున్న రోడ్డు

## ముంబైలోని నారిమన్ టు వర్లి రోడ్డు దేశపు తొలి మ్యూజికల్ రోడ్గా రికార్డు

**ముంబై, ఫిబ్రవరి 11:** దేశపు తొలి మ్యూజికల్ రోడ్డు ముంబైలో ప్రారంభమైంది. నగరంలోని నారిమన్ నుంచి వర్లి వైపు వెళ్లే రహదారిపై పలు సంగీత స్ట్రిప్లను ఏర్పాటు చేశారు. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులకు దాదాపు 700 మీటర్ల మేర 'స్లమ్ డాగ్ మిలియనీర్' సినిమాలోని 'జయ హో' పాట వినిపిస్తుంది. ఈ పాటను దేశానికి అంకితం చేయడానికి, ప్రజల్లో దేశభక్తి భావాన్ని మరింత పెంచేందుకు ఈ విధంగా డిజైన్ చేసినట్లు ప్రాజెక్ట్ అధికారులు పేర్కొన్నారు. ముంబై నగరపాలక సంస్థ అయిన బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రూ. 6.21 కోట్ల వ్యయం అయినట్లు అధికారులు వెల్లడించారు. ముంబయి కోస్టల్ రోడ్ కారిడార్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన



ఈ రహదారి దేశంలోనే మొదటి మ్యూజికల్ రోడ్డుగా రికార్డులకెక్కింది. ఇటువంటి మ్యూజికల్ రహదారులు హంగరీ, జపాన్, దక్షిణ కొరియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్లో మాత్రమే ఉన్నాయన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఈరోజు దీనిని ప్రారంభించారు.

# సింగరేణి ఎండీగా జ్యోతి బుద్ధ ప్రకాశ్

- **జీహెచ్ఎంసీ కమిషనర్గా కర్ణన్ కొనసాగింపు**
- **సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా శ్రీజన, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా టి.వినయ్ కృష్ణారెడ్డి నియామకం**
- **పలువురు ఐఏఎస్ల బదిలీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం బ్యూరో):** రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అవసరాల దృష్ట్యా పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. మరి కొందరు అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈమేరకు బుధవారం సాధారణ పరిపాలనా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి చేస్తున్న జ్యోతి బుద్ధప్రకాశ్ను సింగరేణి కాలరీస్ చైర్మన్, సీఎండీగా బదిలీ చేసింది. ఫ్లాగ్షిప్ సంక్షేమ, అభివృద్ధి పథకాల స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్న సబ్యసాచి ఘోష్కు ఎస్సీ అభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, కమిషనర్గా అదనపు బాధ్యతలు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సందీప్ కుమార్ సుల్తానియాకు ప్లానింగ్ శాఖ ప్రధాన కార్యదర్శి, రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జనరల్గా అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే, ప్రస్తుతం సెర్ప్ సీఈవోగా ఉన్న దివ్య నటరాజన్కు అదనంగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ బాధ్యతలు అప్పగించగా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా ఉన్న ఆర్వీ కర్ణన్కు ఆ బాధ్యతలు కొనసాగించనున్నారు. శ్రీజనను జీహెచ్ఎంసి అదనపు కమిషనర్ పదవి నుంచి బదిలీ చేసి కొత్తగా ఏర్పాటు చేసిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా, జీహెచ్ఎంసి అదనపు కమిషనర్గా ఉన్న టి.వినయ్ కృష్ణారెడ్డిని మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా బదిలీ చేశారు. అలాగే, కాత్యాయనిదేవిని ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారిగా, హైదరాబాద్ మెట్రో వాటర్వర్క్స్ ఈడీగా ఉన్న మయాంక్ మిట్టల్ అదే సంస్థలో జాయింట్ డైరెక్టర్గా నియమితులయ్యారు. ఐటీ, పరిశ్రమలు, శాసనవ్యవహారాల శాఖ ఓఎస్డీగా ఉన్న రఘురాం శర్మను ఇండస్ట్రీస్, కామర్స్ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ చేస్తూ ఆ శాఖ మంత్రికి ఓఎస్డీగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## అవిశ్వాస తీర్మానం నోటీసులో లోపాలు

### మార్చిలో చర్చకు అనుమతి!

**ఢిల్లీ, ఫిబ్రవరి 11:** లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ను పదవి నుంచి తొలగించాలంటూ విపక్ష పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు సిదమైన విషయం పాఠకులకు విదితమే. ఇందులో భాగంగా లోక్ సభ సెక్రటరీ జనరల్ కు మంగళవారం నోటీసులు అందజేసిన విషయం తెలిసిందే. కాగా ఆ నోటీసుల్లో లోపాలు ఉన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. కొన్ని సందర్భాలను ప్రతిపక్ష సభ్యులు పదే పదే అందులో ప్రస్తావించినట్లు తెలిపాయి. అయితే, ఆ నోటీసును పూర్తిగా తిరస్కరించడానికి బదులుగా అందులోని లోపాలను సవరించాలని స్పీకర్ ఓం బిర్లా సెక్రటేరియట్ ను ఆదేశించినట్లు తెలుస్తోంది. సవరించిన నోటీసు అందిన తర్వాత.. నిర్దేశించిన నిబంధనల ప్రకారం వాటిని పరిశీలిస్తామని అధికారులు పేర్కొన్నారు.

మార్చి 9న బడ్జెట్ సెషన్ రెండో దశ ప్రారంభమైన తర్వాత ఈ నోటీసును జాబితా చేయనున్నట్లు తెలిపారు.

# పాటల్లో మ్యాథ్స్, సైన్స్..

- **ఐఐటీ మద్రాస్లో మ్యూజిక్ రీసెర్చ్ సెంటర్**
- **త్వరలో ప్రత్యేక కోర్సులు ప్రారంభం**

**చెన్నై, ఫిబ్రవరి 11:** సంగీత సృష్టికర్త ఇళయరాజా ఆధ్వర్యంలో ఐఐటీ మద్రాస్ సంగీత కోర్సులను ప్రారంభిస్తున్నది.

ఒకప్పుడు ఉర్రూతలూగించిన రాగాలలోని శాస్త్రీయ, సాంకేతిక విషయాలు వెలికి తీసి.. నేటి తరం ఔపోసన పట్టేలా పరిశోధనలూ జరుగనున్నాయి. 'మ్యాస్ట్రో ఇళయరాజా సెంటర్ ఫర్ మ్యూజిక్ లెర్నింగ్ అండ్ రీసెర్చ్' పేరిట ఏర్పాటైన ఈ కేంద్రంలో ప్రత్యేక కోర్సులు, పరిశోధన ప్రాధాన్యంగా కార్యక్రమాలు డిజైన్ చేస్తోంది.

వైవిధ్యమైన కోర్సులు 2026-27 విద్యా సంవత్సరంలో అందుబాటులోకి రానున్నాయి. సంగీతానికి శాస్త్రీయ కూర్పును ఇవ్వడంతో పాటు అందులో ఆధునికతను తీసుకురావడంలో కృషి చేయనున్నారు. దీంతో విద్యార్థులకు ప్రత్యేక కోర్సుల్ని పరిచయం చేసి, వారిని ఆధునిక సంగీతంలో మేటి పరిశోధకులుగా మార్చాలనేది వీరి ధ్యేయం. కోర్సుల్ని విడతల వారీగా పరిచయం చేయనున్నారు.

# మూడు కార్పొరేషన్లుగా జీహెచ్ఎంసీ

(మొదటి పేజీ తరువాయి)

సమగ్రంగా నిర్వహించేందుకు ఈ కార్పొరేషన్ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది.

అలాగే, ఎల్బీనగర్, ఉప్పల్, మల్కాజ్గిరి జోన్లను కలిపి కొత్తగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ను ఏర్పాటు చేశారు. వేగంగా విస్తరిస్తున్న నివాస ప్రాంతాలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఇక సికింద్రాబాద్, ఖైరతాబాద్, గోల్కొండ, చార్మినార్, రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లతో జీహెచ్ఎంసి కార్పొరేషన్గా కొనసాగనుంది. ఈ మూడు కార్పొరేషన్లను ఎన్నికలు నిర్వహించి కొత్త పాలక మండళ్లు బాధ్యతలు చేపట్టే వరకు ప్రత్యేక అధికారిగా జయేష్ రంజన్ను ప్రభుత్వం నియమించింది. ఎన్నికలు పూర్తయ్యే వరకు అన్ని పరిపాలనా బాధ్యతలను ఆయన ప్రత్యేక అధికారిగా నిర్వహించనున్నారు. నగర విస్తరణ, జనాభా పెరుగుదల, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నగర అభివృద్ధికి దోహదపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## అమెరికా పాక్ను టాయిలెట్ పేపర్ కంటే హీనంగా చూసింది


(మొదటి పేజీ తరువాయి)

పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని సైన్యం.. ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ ప్రభుత్వాన్ని కూల్చేసి అధికారాన్ని చేజిక్కించుకుందని ఆసిఫ్ ఖవాజా అన్నారు. 2001 తర్వాత అమెరికా మద్దతుతో ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి తాలిబన్లకు వ్యతిరేకంగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. అయితే, తాలిబన్లు తిరిగి తమపై హింసకు పాల్పడ్డారన్నారు. తాము ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పుడు అగ్రరాజ్యం తమకు ఎటువంటి సహాయం చేయలేదని ఆయన స్పష్టం చేశారు.

# హస్తందే హవా!

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ ముగిసినా బూత్ లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. పోలింగ్ పూర్తయిన తరువాత వివిధ సంస్థలు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోనుందని పీపుల్స్ పల్స్ ఎగ్జిట్ పోల్ సర్వే వెల్లడించింది. మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ ఖాతాలో పడనుండగా.. కరీంనగర్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లను బీజేపీ కైవసం చేసుకునే అవకాశాలున్నాయని అది వెల్లడించింది. ఈ రెండు మున్సిపల్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించనుంది. ఈ ఎగ్జిట్ పోల్ వివరాలిలా ఉన్నాయి.




- నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఎంఐఎం కింగ్ మేకర్ కానున్నది.
- ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ గెలిచే అవకాశాలు లేవు
- రామగుండంలో కాంగ్రెస్ 30-34, బీఆర్ఎస్ 16-20, బీజేపీ 3-6, ఇతరులు 4-7 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది.
- మంచిర్యాలలో కాంగ్రెస్ 39-43, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-9, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది.
- కొత్తగూడెంలో కాంగ్రెస్ 28-34, బీఆర్ఎస్ 7-9, సీపీఐ 14-16, ఇతరులు 2-4 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది.
- మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ 26-30, బీఆర్ఎస్ 18-22, బీజేపీ 6-8, ఎంఐఎం 2-4, ఇతరులు 0-1 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది.
- నల్లగొండలో కాంగ్రెస్ 21-26, బీఆర్ఎస్ 8-12, బీజేపీ 6-10, ఎంఐఎం 2-4, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం.
- నిజామాబాద్ లో కాంగ్రెస్ 10-16, బీఆర్ఎస్ 2-4, బీజేపీ 26-31, ఎంఐఎం 8-12, ఇతరులు 1-2 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది.
- కరీంనగర్ లో కాంగ్రెస్ 14-16, బీఆర్ఎస్ 10-12, బీజేపీ 24-29, ఎంఐఎం 6-9, ఇతరులు 1-3 వార్డులు గెలుపొందే అవకాశం ఉంది.

ఇదే కోవలో.. 68-76 మున్సిపాలిటీలను అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోనుంది. 29-36 మున్సిపాలిటీలను ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, 3-5 బీజేపీ, 0-1 ఎంఐఎం గెలుచుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ తన సర్వే ఫలితాల్లో పేర్కొంది. దాదాపు 70 శాతం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కాంగ్రెస్ కైవసం చేసుకునే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ సర్వే పేర్కొంది. ముఖ్యంగా మంచిర్యాల, రామగుండం, నల్లగొండ, మహబూబ్ నగర్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయనుందని సర్వే అంచనా వేసింది. బీజేపీకి రెండు కార్పొరేషన్లు - బీఆర్ఎస్ సున్నాగా సర్వే తేల్చింది.

**బీజేపీ జోరు:** ఉత్తర తెలంగాణలో బీజేపీ తన పట్టును నిరూపించుకోనుందని సర్వే చెప్పింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించి, వాటిని కైవసం చేసుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయంది.

**బీఆర్ఎస్ పరిస్థితి:** ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీకి ఈ ఎన్నికలు కోలుకోలేని దెబ్బ తీసేలా ఉన్నాయని తెలిపింది.. ఒక్క మున్సిపల్ కార్పొరేషన్ను కూడా గెలుచుకునే అవకాశం ఆ పార్టీకి లేదని పీపుల్స్ పల్స్ అంచనా వేసింది.

**కింగ్ మేకర్ ఎంఐఎం:** నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్ నగర్ కార్పొరేషన్లలో అధికార పీఠాన్ని నిర్ణయించడంలో ఎంఐఎం కీలక పాత్ర (కింగ్ మేకర్) పోషించనుందని సర్వే వెల్లడించింది.

## 73.01 శాతం

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ బూత్లకు తరలించారు. అధికార కాంగ్రెస్తో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు అవకాశం ఉన్నప్పుడల్లా తమకే ఓటు వేయాలని ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రచారం చేయడం కనిపించింది. కాగా, రాష్ట్రంలోని 8191 పోలింగ్ కేంద్రాల నుంచి ఓటింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ఎన్నికల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. పోలింగ్ గడువు ముగిసిన 5 గంటల సమయానికి రాష్ట్రవ్యాప్తంగా60 శాతానికి పైగా ఓటింగ్ శాతం నమోదైందనీ, తుది సమాచారం అందే సమయానికి ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉందని ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. పోలింగ్ పూర్తి కావడంతో బ్యాలెట్ బాక్సులను భద్రపరిచేందుకు 137 స్ట్రాంగ్ రూంలను సిద్ధం చేశారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి రాష్ట్రవ్యాప్తంగా 136 కేంద్రాల్లో ఓట్లు లెక్కించి ఫలితాలను ప్రకటించనున్నారు. ఈనెల 16న మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్, కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియ పూర్తి కానుంది.




# బీఆర్ఎస్ను గురి చూసి కొట్టిన పొంగులేటి

## రాజకీయంగా ప్రకంపనలు సృష్టిస్తున్న మంత్రి వ్యాఖ్యలు

## ఎన్నికల్లో కాంగ్రెస్కు మేలు చేస్తాయని హస్తం శ్రేణుల హర్షం

### ఉక్కిరిబిక్కిరవుతున్న గులాబీ నేతలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 (మనం బ్యూరో):** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్గా మారాయి. ప్రభుత్వంలో ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమంగా ఫోన్ ట్యాపింగ్కు పాల్పడిన బీఆర్ఎస్ అధికారం కోల్పోయినా ఇంకా బుద్ధి రాలేదనీ, చాటుమాటుగా మంత్రులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతల ఫోన్ల ట్యాపింగ్కు పాల్పడుతోందని పొంగులేటి చేసిన సంచలన వ్యాఖ్యలు గులాబీ నేతలను మరోసారి ఇరుకున పెట్టాయి. రాష్ట్రంలో మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు జరగడానికి ముందు రోజు కొందరు ఉద్యోగ సంఘాల నేతలతో నిర్వహించిన రహస్య సమావేశం వివరాలు బయటికి పొక్కడం మంత్రి పొంగులేటి వ్యాఖ్యలకు తాజాగా కారణమైంది. ప్రస్తుతం బీఆర్ఎస్ హయాంలో నడిపిన ఫోన్ ట్యాపింగ్ విచారణ దాదాపు ముగింపు దశకు చేరుకుంది. ఈ వ్యవహారంపై నిజాలు నిగ్గుతేల్చి ఇందుకు బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేకంగా సిట్ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ నేతృత్వంలో ఏర్పాటైన సిట్ ఇప్పటికే ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించినట్లు భావిస్తున్న మాజీ సీఎం కేసీఆర్తో పాటు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ సంతోష్రావును సుదీర్ఘంగా విచారించి ఇందుకు సంబంధించిన విషయాలు రాబట్టింది. ఈ వ్యవహారం ఇలా సాగుతుండగానే తాజాగా మంత్రి పొంగులేటి ఫోన్ ట్యాపింగ్ ఇంకా జరుగుతోందన్నది అక్షరాల నిజమనీ, దీనిపై మరింత లోతుగా దృష్టి సారిస్తామని చేసిన వ్యాఖ్యలు గులాబీ నేతలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అసలే గతంలో చేసిన ట్యాపింగ్తో తలబొప్పి కడుతుంటే కొత్తగా ఆ వ్యవహారం ఎటు తిరిగి ఎటు చుట్టుకుంటుందోనని చర్చించుకుంటున్నారు. మరోవైపు, కాంగ్రెస్ పార్టీలోనూ మంత్రి పొంగులేటి చర్చలపై ఆసక్తికర చర్చ సాగుతోంది.

మున్సిపల్ ఎన్నికల ముందు మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు ఎన్నికలలో ఓటర్లు బీఆర్ఎస్కు వ్యతిరేకంగా కాంగ్రెస్ వైపు మొగ్గేలా ఉన్నాయని చర్చించుకుంటున్నారు.

# తిరుపతి జిల్లాలో పర్యాటకానికి మరో అడుగు

- ఎస్.వి.పురంలో 5 స్టార్ రిసార్ట్ ప్రాజెక్టుకు స్థలం అప్పగింత
- జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి, ఫిబ్రవరి 11మనం న్యూస్ :** తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఎస్.వి.పురం గ్రామ పరిధిలో పర్యాటక రంగ అభివృద్ధికి మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టబడింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యాటక ప్రోత్సాహక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం నేపథ్యంలో ఒడిశాకు చెందిన ఎం/ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసారట్స్ ఎల్ఎల్పీ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 12.70 ఎకరాల్లో 5 స్టార్ డీలక్స్ రిసార్ట్ నిర్మాణం చేపడుతున్నారు.

సుమారు రూ.150 నుండి రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ రిసార్ట్లో డీలక్స్ గదులు, సూట్స్, కాటేజీలు, విల్లాలు కలిపి మొత్తం 149 గదులు ఏర్పాటు చేయనున్నారు. ఆల్డే డైనింగ్, స్పెషాలిటీ రెస్టారెంట్లు, బ్యాంక్వెట్ కాన్ఫరెన్స్ హాళ్లు, స్పా వెల్నెస్ సదుపాయాలు, ఇండోర్ మరియు అవుట్డోర్ వినోద కార్యకలాపాలు వంటి ఆధునిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా సుమారు 250 మందికి, పరోక్షంగా సుమారు 100 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఆంధ్రప్రదేశ్ టూరిజం రీజినల్ డైరెక్టర్, తిరుపతి హబ్, డా. ఆర్. రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక సాంస్కృతిక శాఖ అధికారి శ్రీఎం. జనార్ధన్ రెడ్డి మరియు ఎం/ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసారట్స్ ఎల్ఎల్పీ సంస్థ అధీకృత ప్రతినిధి ప్రదీప్త కుమార్ మొహపాత్ర స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి భూసరిహద్దులను నిర్ధారించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సమక్షంలో భూమి స్వాధీనం అప్పగింత కు సంబంధించిన ప్రక్రియలు పూర్తి చేసి హ్యాండోవర్ ధృవీకరణ పత్రంపై సంతకాలు నిర్వహించారు. ఆ ధృవీకరణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సంస్థ ప్రతినిధికి అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రానికి అంతర్జాతీయ ప్రమాణాల పర్యాటక వసతులు అవసరమని, ఇలాంటి ప్రాజెక్టులు దేశీయ, విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షిస్తాయని తెలిపారు. ఈ రిసార్ట్ నిర్మాణం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అవసరమైన అన్ని అనుమతులు సమన్వయంతో అందించి ప్రాజెక్టు పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి శ్రీ ప్రదీప్త కుమార్ మొహపాత్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక విధానాలు మరియు పెట్టుబడులకు అనుకూల వాతావరణం తమ సంస్థను ఆకర్షించాయని తెలిపారు. విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తరువాత తిరుపతిలో ఈ ప్రాజెక్టును చేపట్టామని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల్లో రిసార్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతామని చెప్పారు. ప్రాజెక్టు అమలుకు జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం రీజినల్ డైరెక్టర్, తిరుపతి హబ్, డా. ఆర్. రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక సాంస్కృతిక శాఖ అధికారి శ్రీ ఎం. జనార్ధన్ రెడ్డి, ఎం/ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసారట్స్ ఎల్ఎల్పీ సంస్థ ప్రతినిధులు మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## కల్పవృక్ష వాహనంపై శ్రీ రాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడి రాజసం

**తిరుపతి,ఫిబ్రవరి 11,మనం న్యూస్ :** శ్రీనివాసమంగపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు శ్రీ రాజమన్నార్ అలంకారంలో దర్శమిచ్చారు. శ్రీవారు చిలుకతో కూడిన దండం, ఆవు దూడ, లక్ష్మీ హారము, మకర కంఠి, స్వర్ణ యజ్ఞోపవీతం, కల్కితురాయి, సూర్యచంద్రులతో కూడిన కిరీటం, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు గజలక్ష్మి, మామిడి పిందుల హారం, కమల, లంబ హస్తలతో భక్తులను కటాక్షించారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**కల్పవృక్ష వాహనం – ఐహిక ఫల ప్రాప్తి :**

క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం తిరుమాడ వీధులలో భక్తులకు తనివితీరా దర్శనమిస్తాడు శ్రీనివాసుడు.

కాగా సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్సేవ వైభవంగా జరగనుంది. రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు సర్వభూపాలవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ వాహనసేవలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, కంకణభట్టార్ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రంలోకి దూసుకెళ్తున్న బిసివైపార్టీ



- పార్టీ పదవుల మూడో జాబితా విడుదల
- నెల్లూరు, అల్లూరి సీతారామరాజు, తిరుపతి జిల్లాల్లో వివిధ పదవులకు నూతన సారథులు నియామకం

**మంగళగిరి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ :** బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా భారతచైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్రయాదవ్ మరో ముందడుగు వేశారు. పార్టీ పదవుల నియామకాలకు సంబంధించి, ఆయన బుధవారం నాడు మూడో జాబితాను విడుదల చేశారు.

మూడో జాబితాలో భాగంగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నుంచి నియోజకవర్గ ఇన్ చార్జ్ వరకు అనేక పదువులకు నాయకులను నియమించారు, ప్రధానంగా నెల్లూరు, అల్లూరి సీతారామరాజు, తిరుపతి జిల్లాలకు సంబంధించి వివిధ స్థాయిలలో పలువురు నాయకులను కీలక పదవులలో నియమించారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలతో పాటు, వివిధ అనుబంధ సంఘాలలో నూతన నాయకులకు బాధ్యతలు అప్పగించారు.నూతనంగా నియమితులైన నాయకులందరూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజల పక్షాన నిలబడాలని రామచంద్రయాదవ్ పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో మరిన్ని నియామకాలతో పార్టీని మరింత పటిష్టం చేసి, ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన ప్రకటించారు.

## సినీ ఫక్కీలో ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా



- ట్రాక్టర్ ట్యాంకర్లో రూ. 1.65 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగలు
- 72 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- ఇద్దరు అంతర్రాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్లు అరెస్ట్

**తిరుపతి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ :** రెడ్ శాండల్ టాస్క్ ఫోర్సు హెడ్ ఎల్. సుబ్బారాయుడు సూచనలమేరకు ఎస్పీ పీ. శ్రీనివాస్, పర్యవేక్షణలో ఏఎస్పీ జే . కులశేఖర్ మార్గదర్శకములో టాస్క్ ఫోర్సు సిబ్బందికి అందిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారు జామున అటవీ సిబ్బందితో కలసి అన్నమయ్య జిల్లా, టి. సుండుపల్లి మండలం పించా ప్రాజెక్ట్ సమీపానికి చేరుకున్న సమయానికి అక్కడ ఒక ట్రాక్టర్ నిలపబడి ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. ఆ ట్రాక్టర్ దగ్గర కొంతమంది వ్యక్తులు ఎర్ర చందనం దుంగలు లోడ్ చేస్తూ ఉండగా అది గమనించిన టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి నలుగురిని పట్టుకొనగా మిగిలిన వారు పారిపోయారు.

అంతట టాస్క్ ఫోర్సు పోలీసులు సదురు నేర స్థలం పరిశీలించి పట్టుబడిన నలుగురు వ్యక్తులు తెచ్చిన ట్రాక్టర్ మరియు ట్యాంకర్ తో పాటు అందులో దాచి ఉంచిన 72 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నలుగురు ముద్దాయిలను విచారించగా అందులో ఇద్దరు తమిళనాడు రాష్ట్రం, వేలూరు జిల్లాకు చెందిన వారు మరియు ఇద్దరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, చిత్తూరు జిల్లాకు చెందిన వారిగా గుర్తించి ఈ కేసులో వారిని అదుపులోకి తీసుకున్నారు.

ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. మొత్తం పట్టుబడిన 72 ఎర్రచందం దుంగల విలువ సుమారు 1.65 కోట్లుగా ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి టాస్క్ ఫోర్సు సిబ్బందిని టాస్క్ ఫోర్సు హెడ్ ఎల్. సుబ్బారాయుడు అభినందించి ఈ ఆపరేషన్ నందు పాల్గొన్న అధికారులు మరియు సిబ్బందికి రివార్డులు ప్రకటించారు.



## మకర వాహనంపై శ్రీ సోమస్కందమూర్తి సమేత కామాక్షి అమ్మవారు

**తిరుపతి,ఫిబ్రవరి 11, మనం న్యూస్ :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉదయం శ్రీ కపిలేశ్వరస్వామివారు సోమస్కందమూర్తిగా కామాక్షి అమ్మవారి సమేతంగా మకర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. మకరం గంగాదేవికి నిత్యవాహనం. గంగ పరమశివుని శిరస్సుపై నివసిస్తోంది. గంగాదేవి వాహనమైన మకరం తపమాచరించి శివానుగ్రహాన్ని పొంది ఆ పరమశివునికి వాహనమైందని శైవాగమాలు తెలియజేస్తున్నాయి. మకరం జీవప్రకృతికి ఉదాహరణ. భగవంతుని ఆశ్రయించినంత వరకు జీవుడు నీటిలో మొసలిలా బలపరాక్రమంతో జీవించవచ్చు. అనంతరం ఉదయం 9 నుండి 10 గంటల వరకు అర్చకులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీ సోమస్కందమూర్తి, శ్రీ కామాక్షిదేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలు, చందనంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కె.పి.చంద్రశేఖర్ , టెంపుల్ ఇన్స్పెక్టర్లు దామోదర్, రవికుమార్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవనాన్నిపరిశీలించిన టిటిడి జేఈవో



**తిరుపతి(టిటిడి), ఫిబ్రవరి 11,మనం న్యూస్ :** తిరుపతిలో నిర్మాణంలో ఉన్న శ్రీపద్మావతీ చిన్నపిల్లల ఆసుపత్రి నూతన భవనాన్ని టిటిడి జేఈవో (వైద్యం విద్య) డా. ఎ. శరత్ పరిశీలించారు. టిటిడి సాంకేతిక సలహాదారు ఆర్. కొండలరావుతో కలిసి నిర్మాణంలోని భవనాన్ని బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేఈవో డా. శరత్ మాట్లాడుతూ, చిల్డ్రన్స్ ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్దిష్ట సమయాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా జరుగుతుండడంపై ఆయన సంబంధించిన అధికారులను ప్రశ్నించారు. టిటిడి ఇంజనీరింగ్ టెక్నికల్ అడ్వైజర్ సూచనల మేరకు పనులు వేగవంతం చేయాలని సూచించారు.ఆసుపత్రి పరిసరాలు చుట్టూ పచ్చదనం, ఆసుపత్రి లోపల దైవభక్తి, మనోధైర్యం నింపేలా దేవాతామూర్తుల ఫోటోలను, నిత్యం పర్యవేక్షించేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసుపత్రి భవనానికి అవసరమైన ఎలక్ట్రికల్ తదితర మౌళిక సదుపాయాల పరికరాల ఎంపికలో మరింత నాణ్యమైన వస్తువులను ఉపయోగించాలని కోరారు. నూతన భవనానికి సంబంధించి జరుగుతున్న పనులపై ఆసుపత్రి ముందు శాఖల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిఈ టి.వి. సత్యనారాయణ, ఆసుపత్రి డైరెక్టర్ డా. ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ఆర్ ఎంవో డాక్టర్ భరత్, ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం తదితర అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం

**తిరుపతి, ఫిబ్రవరి 11మనం న్యూస్ :** తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, తుడా వైస్ చైర్మన్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తో కలసి జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం సాయంత్రం తుడా సమావేశ మందిరంలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తిరుపతి పరిధిలోని చెరువుల సుందరికరణ, తుడా టవర్స్, శెట్టిపల్లి అభివృద్ధి, జిల్లాలోని మాస్టర్ ప్లాన్ రోడ్డుల అభివృద్ధి గురించి సమీక్షించించారు.

జిల్లా కలెక్టర్ మట్కాడుతూ గొ, రాష్ట్రముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తిరుపతి పట్టణం లో గల 20 చెరువుల అభివృద్ధి చేసి సుందరికరణ చేయాలని అన్నారు. అందులో పేరూరు చెరువు నుండి అవిలాల చెరువు వరకు సమరు 5 కిమీ పైపు లైను వేసి అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలి తెలిపారు.

జిల్లా నందు పలు మాస్టర్ ప్లాన్ రోడ్డు లను, శెట్టిపల్లి అభివృద్ధి లో భాగంగా మాస్టర్ ప్లాన్ రోడ్డుల అభివృద్ధి త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రజలకు అందుబాటులో కి త్వరలో తుడా టవర్స్ నందు మొత్తం 12 అంతస్తులలో నిర్మాణం జరిగిందిన్నారు. కమర్షియల్ ప్లాట్లు అందులో 234 ప్లాట్లు ఉన్నాయని తెలిపారు. 2 బి హెచ్ కె,3 బి హెచ్ కె,4 బిహెచ్ కె లు ఉన్నాయన్నారు. టవర్స్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటేశ్వర ప్రసాద్,తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, తుడా ఎస్ఈ,కె. రవీంద్రయ్య, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, ప్లానింగ్ అధికారులు,తుడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## సర్వభూపాల వాహనంపై బకాసురవధ అలంకారంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి



**తిరుపతి, ఫిబ్రవరి 11, మనం న్యూస్ :** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాల్గవ రోజైన బుధవారం రాత్రి అనంత తేజోమూర్తి అయిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు బకాసురవధ అలంకారంలో సర్వభూపాల వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు వృషభాలు, గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**సర్వభూపాల వాహనం - యశోప్రాప్తి :**

సర్వభూపాల అంటే అందరు రాజులు అని అర్థం. వీరిలో దిక్పాలకులు కూడా చేరతారు. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిరృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా విరాజిల్లుతున్నారు. ఈ వాహనసేవలో టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, సివిఎస్వో మురళికృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆలయ ప్రత్యేకాధికారి డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్కుమార్, కంకణభట్టర్ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ మునికుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చదువు

అక్షరం ఒక నదిలా
నా మనసు్స అనే మట్టిని
కొరుక్కుంటూ ప్రవహిస్తుంది
పుటల మధ్య నిలిచిన శూన్యం నుండి
జన్మించే ప్రశ్నలు, నా అంతరంగంలో
నడుస్తూ మాట్లాడతాయి

పుస్తకాలు కేవలం కాగితాల సమాధులు కావు
అవి కాలం మోసిన జ్ఞానపు
ప్రతిధ్వనుల ఫాసిల్స్
నా వేళ్లతో తాకిన ప్రతి పదం
ఇంకా పుట్టని భవిష్యత్తులను
తనలో కరిగిస్తుంది

నా కలంలో మళ్లీ జీవిస్తుంది చదివినది,
చదివిన భావాలలో నా రచన
కలలుగా మారుతుంది
జ్ఞానం ఒక ప్రవాహం
దాని అలలు కథలు చెబుతాయి
కానీ దాని మూలం ఎప్పుడూ
నా అనుభవంలోనే ఉంటుంది

అక్షరాలు మాయమైన గుర్తులు కావు,
అవి జీవన యాత్రలో దారి చూపే దీపాలు
వ్రాయడం అంటే ఒంటరితనాన్ని
భాషగా మలిచే ఒక రసవాదం.

చివరగా పుస్తకాలు మూసినప్పుడు,
నా లోపల కనిపించేది ఒక విశాల శూన్యం
అక్కడే అన్ని మాటలు కరిగిపోయి,
మిగిలినది కేవలం...
ఒక నిశ్శబ్దమైన సమాధానం.

**- డాక్టర్ నూకరాజు బెందుకుర్తి**
9493476437

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు manamlekhalu@ gmail.com మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**
**- ఎడిటర్**

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉద్యమం

విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెర లేచి ఐదేళ్లు అయింది.

విశాఖ ఉక్కు-ఆంధ్రులహక్కు అంటూ తెన్నేటి విశ్వనాధం నడిపిన ఉద్యమ ఫలితంగా, నాటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్ప నున్నట్లు పార్లమెంటు లో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970లో దానం చేసారు. 1970 జూన్ లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదల య్యాయి. 1971 జనవరి 20న ఇందిరా గాంధీ చేత కర్మాగారం యొక్క శంకు స్థాపన కార్యక్రమం జరిగింది. విశాఖ పట్టణంలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగిన ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథంతోపాటు తాటి కొండ ఎమ్మెల్యే టి.అమృతరావు, ప్రత్తిశేషయ్య లాంటి నాయ కులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో 32 మంది ప్రాణాలర్పించారు.

26 వేలఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమి నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ.3897.28 కోట్ల అంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తవ డానికి 20 ఏళ్లు పట్టింది. పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సీఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరా గాంధీ చొరవ తోడై, ఫలితంగా 80 నుండి 1983 వరకు విశాఖ ఉక్కు కర్మాగారం వేగం పుంజుకుంది.

రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్ కో సమగ్ర నివేదిక సమర్పిం చింది. కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూప కల్పనకై పూర్వపు రష్యా దేశంతో 1981 ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. 1982 జనవరిలో సెగ కొలిమి నిర్మాణానికి, ఉద్యోగస్తుల పట్టణానికి శంకు స్థాపన జరిగింది. 1982 ఫిబ్రవరిలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ (RINL) ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్, భారతీయ ఉక్కు సంస్థ (SAIL) నుండి విడివడి RINL గా గుర్తింపు పొందినది.




వైజాగ్ స్టీల్‌గా ప్రసిద్దమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశం లోని అత్యాధునిక మైన ప్రభుత్వరంగ ఉక్కు తయారీ దారు. ఇది, విశాఖ పట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియ ట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించ బడింది. 1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్త య్యింది. 1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభ మైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9 వేల కోట్లకు చేరుకుంది.

1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటి సారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేక పోవడంతో ఇతర సంస్థలపై ఆధార పడటంతో 1998-2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమగా మిగిలింది. ఈ సందర్భంగా ఉక్కు కార్మిక సంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ఉక్కు వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది. ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది.

కర్మాగారం యొక్క ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు, దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయ బడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్, భారత దేశంలో తీర ప్రాంతంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం. 3.6 ఎం. టి గా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3ఎం. టి కి పెంచే రూ. 8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి పాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం, భారత దేశం, ఆసియా మైనర్‌లలోనే అతి పెద్దది.

సంవత్సరానికి 21 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్ప టికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిడ్ 19 మహమ్మారి, మార్కెట్ తిరోగ మన కారణాల వల్ల 7.3 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు స్వంత ఇనుప ఖనిజం గనులు లేక పోవడం వల్ల ఏటా విశాఖ స్టీల్ సుమారు మూడు వేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చు చేస్తున్నది.

టాటా స్టీల్, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు... స్వీయ ముడి సరుకు సమకూర్పు లేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణ లో బైలాదిలా గనులు, ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధార పడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవు తున్నాయి. ఇలా మరో రెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణ త్యాగంతో పోరాడి సాధించు కున్న విశాఖ ఉక్కు సంస్థ నేడు ప్రైవేటు పరం కావడాన్ని ప్రజలు జీర్ణించు కోలేక పోతున్నారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి. 'విశాఖ ఉక్కు ఆంధ్ర ప్రదేశ్ ప్రజల హక్కు' అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా విని పిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రైవేటీకరణ చేయవద్దంటూ వైఎస్ఆర్సీపీతో పాటు టీడీపీ, వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి), ఇండియన్ నేషనల్‌ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టియుసి) లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటీ (జెఎసి) పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు. విశాఖ స్టీలు కర్మాగా రాన్ని అమ్మాలనే కేంద్ర ప్రభుత్వం ప్రయత్నా లను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తునే ఉన్నారు.

నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మ గౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిల పక్ష సమావేశాలు, కోటి సంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికీ ఉద్ధ ృతం అవుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని, ఫిబ్రవరి 12వ తేదీ నాటికి ఐదేళ్లు పూర్తి అయింది.

కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయం వాపసు తీసుకో వాలని, తీసుకునే వరకూ దీర్ఘకాలిక పోరాటం కొనసాగు తుందని ఆందోళన కారులు స్పష్టం చేస్తూ, ధృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు.

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# అలుపెరుగని యోధుడు తరిమెల



తరిమెల నాగిరెడ్డి (ఫిబ్రవరి 11, 1917 - జులై 28, 1976) అవిభక్త ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కమ్యూనిస్టు నాయకులలో ఒకరు. ఆయనను అందరూ టి.ఎన్ అని పిలిచేవారు. అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో ఫిబ్రవరి 11, 1917 న రైతు కుటుంబములో జన్మించారు.

పాఠశాల రోజుల నుండే సమాజం లోని అస మానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు లక్షణాలు కనబరిచారు. మద్రాసు లోని లయోలా కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేరోజుల్లో తన జాతీయతా భావాల కారణంగా కళాశాల యాజామాన్యానికి, ఆచార్యులతో నాగిరెడ్డికి పొసగ లేదు.

లయోలా కళాశాల యాజమాన్యం నాగిరెడ్డికి జవహర్‌లాల్ నెహ్రూ బహిరంగ ఉపన్యాసాలకు హాజరైనందుకూ, రామస్వామి ముదలియారుకు, సత్యమూర్తికి మధ్య జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు,వ్యాసరచనా పోటీలలో మహ మ్మద్ బిన్‌తుగ్లక్‌ను ప్రశంసించినందుకు, అనేకసార్లు జరిమానా విధించింది.

నాగిరెడ్డి లయోలా కళాశాల తరువాత వారణాసి, బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో విద్య నభ్యసించారు. వారణాసిలో ఉన్న నాలుగే ళ్ళలో నాగిరెడ్డి కమలాదేవి ఛటోపాధ్యాయ, జయ ప్రకాశ్ నారాయణ్,అచ్యుత్ పట్వర్ధన్ వంటి వారిచే ప్రభావితు డయ్యారు. కమ్యూనిజం, మార్క్సిజంతో ఈయనకు వారణాసిలోనే పరిచయ మయ్యింది. రష్యన్ విప్లవం, స్టాలిన్ నాయకత్వం గురించి విస్తృతంగా చదివి, భారత దేశంలో కూడా మార్క్సి జాన్ని అమలు చేయవచ్చని నమ్మటం ప్రారంభించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాల యం స్నాతకోత్సవంలో ఉపకులపతిని నిల దీశారు. మహాత్మాగాంధీకి అది తెలిసి తరిమెల నాగిరెడ్డి వైస్ ఛాన్సలర్‌కు క్షమాపణలు చెప్పాలని ఉత్తరం రాశారు. నాగిరెడ్డి అందుకు ఒప్పుకోలేదు. తిరస్కరించారు.

నాగిరెడ్డి తన ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ కలాపాల వల్ల అనేకమార్లు జైలుకు వెళ్లారు. 1940లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం అన్న పుస్తకం వ్రాసి ప్రభుత్వం యొక్క ఆగ్రహానికి గురై జైలుకు వెళ్ళారు. తిరుచిరాపల్లి జైలునుండి విడుదల కాగానే తిరిగి 1941లో భారతీయ రక్షణ చట్టము కింద అరెస్టయ్యారు. 1946లో ప్రకాశం ఆర్డినెన్సు కింద అరెస్టయ్యి 1947లో విడుదల చేయబడ్డారు.

1952లో నాగిరెడ్డి మద్రాసు శాసన సభకు సి.పి.ఐ అభ్యర్థిగా అనంతపురం నియోజక వర్గం నుండి ఎన్నికయ్యారు. జైలులో ఉండి కూడా, ప్రముఖ కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు, తన బావ అయిన నీలం సంజీవరెడ్డిపై విజయం సాధించి సంచలనం సృష్టించిన ఘనత ఆయనకే దక్కింది. 1955లో కొత్తగా ఏర్పడిన పుట్లూరు నియోజక వర్గం నుంచి శాసనసభకు పోటీ చేసి తరిమెల రామచంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1957లో అనంతపురం లోక్‌సభ నియోజక వర్గం నుండి 2వ లోక్సభకు ఎన్నికయ్యారు. తిరిగి 1962లో పుట్లూరు నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సి.పి.ఐ అభ్యర్థిగా పోటీచేసి తరిమెల రామచంద్రారెడ్డి ఓడించి ఎన్నికైనారు. 1967లో నియోజక వర్గాల పునర్విభజనలో పుట్లూరు నియో జకవర్గం రద్దుకాగా, సి.పి.ఐ(ఎం) అభ్యర్థిగా అనంత పురం నియోజకవర్గం నుండి మూడో సారి శాసనసభకు ఎన్నికయ్యారు. 1969లో మార్చిలో శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేశారు. నాగిరెడ్డి రచనలలో ముఖ్యమైనది ఇండియా మార్ట్‌గేజ్ (తాకట్టులో భారతదేశం).

1968లోనాగిరెడ్డి సి.పి.ఐ (ఎం) నుండి విడి పోయి ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిష్ట్ రెవల్యూషనరీస్ (ఎ.పి.సి.సి.ఆర్) - ఆంధ్రప్రదేశ్ కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వ య కమిటీని స్థాపించారు. సి.పి.ఐ (ఎం) కార్య కర్తలను కొత్తపార్టీలోకి ఆకర్షించడంలో సఫలం అయ్యారు. కొద్దికాలం ఎ.పి.సి.సి.ఆర్ అఖిల భారత కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీలో కలసివుంది. తరిమెల నాగిరెడ్డి 1976లో తను మరణించేదాకా ఎ.పి.సి.సి.ఆర్ నాయకునిగా కొనసాగారు. నాగిరెడ్డి 1976, జులై 28న మరణించారు.

**- ఆర్కేఎస్**
9440595494

# ప్రజాస్వామ్యానికి చిరునామా 'లింకన్'



ప్రజాస్వామ్యం నేడు ప్రపంచవ్యాప్తంగా ఒక కీలక మలుపులో నిలబడి ఉంది. రాజకీయధ్రువీకరణ,అధికారదుర్వినియోగం, ఈ సమస్యలు దేశ సరిహద్దులను దాటి ఒకే రూపంలో కనిపిస్తున్నాయి. ఇలాంటి వేళ చరిత్ర మనకు చూపించే దారి నైతిక నాయకత్వం. ఆ నాయకత్వానికి స్పష్టమైన ప్రతీక అబ్రహం లింకన్. ఆయన జీవితం ఒక దేశపు రాజకీయ కథ కాదు,ప్రజాస్వామ్యానికి మనస్సాక్షిగా నిలిచిన జీవన గాథ.

**పేదరికంలో పుట్టిన స్వతంత్ర ఆలోచన**

కెంటకీ రాష్ట్రంలోని పేద కుటుంబంలో లింకన్ జన్మించారు. చిన్న వయసులోనే శ్రమ, కొరత, బాధ్యతలు ఆయనను వెంటాడాయి. చదువు ఆయనకు సులభంగా లభించిన అవకాశం కాదు. అయినా చదవాలనే తపన ఆయనను వదల్లేదు. కిరోసిన్ దీపం వెలుగులో పుస్తకాలు చదవడం, పొలాల్లో పనిచేస్తూనే ఆలోచించడం ద్వారా ఆయన తన మనస్సును తీర్చిదిద్దుకున్నారు. ఈ స్వీయ విద్యే ఆయనలో స్వతంత్ర ఆలోచనను, లోతైన తర్కాన్ని పెంపొందించింది.

**ఓటముల నుంచి పుట్టిన సహనం**

రాజకీయ రంగంలోకి వచ్చినప్పుడు లింకన్కు విజయాలు వెంటనే దక్కలేదు. ఎన్నికల్లో పరాజయాలు, వ్యక్తిగత విషాదాలు ఆయన జీవన ప్రయాణాన్ని కఠినతరం చేశాయి. కానీ ఈ పరాజయాలు ఆయ నను నిరాశావాదిగా మార్చలేదు. ప్రజాస్వామ్యంలో ఓటమి కూడా ఒక పాఠమే అన్న నమ్మకం ఆయనను ముందుకు నడిపించింది. ఓడిపోయినా నిలబడగలగడమే ఆయన నాయకత్వానికి పునాది.

**నైతిక ప్రశ్నను జాతీయ చర్చగా మార్చిన ఘట్టం**

1858లో జరిగిన లింకన్-డగ్లస్ చర్చలు ఆయన జీవితంలో కీలక మలుపు. బానిసత్వం వంటి క్లిష్టమైన అంశాన్ని రాజకీయ సౌకర్యాల కంటే నైతిక ప్రశ్నగా ఆయన నిలబెట్టారు. ఆ ఎన్నికలో విజయం సాధించకపోయినా, దేశవ్యాప్తంగా ఒక ప్రశ్నను లేవనెత్తారు. నైతికత లేకుండా ప్రజాస్వామ్యం నిలబడగలదా? ఈ ప్రశ్నే ఆయనను జాతీయ నాయకుడిగా మార్చింది. అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిం చిన సమయంలో అమెరికా తీవ్రమైన అంతర్గత సంఘర్షణలో ఉంది. సులభమైన రాజీలు అందుబాటులో ఉన్నప్పటికీ, లింకన్ వాటిని తిరస్కరించారు. ఆయన లక్ష్యం కేవలం యుద్ధాన్ని గెలవడం కాదు, దేశ ఆత్మను కాపాడటం. ఈ సందర్భంలో తీసుకున్న విముక్తి ప్రకటన ఆయన నాయకత్వంలోని నైతిక ధైర్యానికి శిఖర ఘట్టం.

**విముక్తి ప్రకటన**

విముక్తి ప్రకటన భావోద్వేగంతో తీసుకున్న నిర్ణయం కాదు. సరైన సమయాన్ని గుర్తించి తీసుకున్న ఒక స్పష్టమైన నైతిక చర్య. లక్షలాది బానిసలకు స్వేచ్ఛను ప్రకటించడం ద్వారా సమానత్వాన్ని రాజ్యాంగ విలువగా నిలిపారు. ఈ నిర్ణయం అమెరికా సరిహద్దులను దాటి, ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల ఉద్యమాలకు ప్రేరణగా మారింది. లింకన్ వ్యక్తిగత జీవితం కూడా బాధలతో నిండింది. తల్లి మరణం, కుటుంబ నష్టాలు ఆయనను కఠినుడిని చేయలేదు; మరింత మానవీయుడిని చేశాయి. ప్రజల బాధను తన బాధగా అనుభూతి చెందగల నాయకుడిగా ఆయనను మలిచాయి. రెండవ ప్రారంభ ప్రసంగంలో ఆయన పలికిన ఎవరి పట్ల ద్వేషం లేకుండా, అందరి పట్ల దయతో అనే మాటలు ప్రతీకార రాజకీయాలకు ప్రత్యామ్నా యంగా నిలిచాయి.

**ప్రజాస్వామ్యానికి శాశ్వత నిర్వచనం**

గెట్టీస్బర్గ్ ప్రసంగంలో లింకన్ ప్రజాస్వామ్యాన్ని ఒక పాలనా విధానంగా కాక, ఒక నైతిక బాధ్యతగా నిర్వచించారు. ప్రజల ప్రభుత్వం, ప్రజల ద్వారా, ప్రజల కోసం అనే భావన నేటికీ ప్రపంచ రాజకీయ ఆలోచనలకు పునాదిగా నిలుస్తోంది. లింకన్ హత్యతో ఒక జీవితం ముగిసింది. కానీ ఆయన ఆలోచనలు మరింత బలంగా నిలిచాయి. నైతికధైర్యం,సహనం,సమయోచిత నిర్ణయాల సమ్మేళ



నమే నిజమైన నాయకత్వమని ఆయన జీవితం మనకు గుర్తు చేస్తుంది. నాయకత్వం అనేది ఆదేశించడం కాదు, బాధ్యతను అనుభూతి చెందడం. ద్వేషం తక్షణ విజయం ఇవ్వవచ్చు,దయ మాత్రమే చరిత్రను నిలబెడుతుంది. అందుకే అబ్రహాం లింకన్ గతం కాదు,మన వర్తమానానికి అవసరమైన, భవిష్యత్తును దారి చూపించే ఒక శాశ్వత ప్రేరణ.

**- గిలకత్తుల వెంకటరమణ గౌడ్**
9866878769

# సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో 'ఆమె'ను ప్రోత్సహించలేమా!



నేటి అత్యాధునిక డిజిటల్-ఏఐ యుగంలో యువత అవకాశాలకు హద్దులు లేకుండా పోతున్నాయి. సైన్స్, టెక్నాలజీ రంగాలు కొత్తపుంతలు తొక్కుతూ భూమిని కుగ్రామంగా మార్చివేశాయి. నేటివిద్యా వంతులు, వృత్తిపరమైన నిపుణులు, టెక్నో క్రాట్లు దినదినం నూతన ఆవిష్కరణలు, విలక్షణ ఆలో చనలతో సరి కొత్త ప్రపంచాన్ని రుచి చూపిస్తున్నారు. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో పురుషులు, కళాశాల యువకులు మాత్రమే అధికంగా ఉండడం, మహిళల సంఖ్య అతి తక్కువగా ఉండడంతో శాస్త్రసాంకేతిక రంగాల్లో జరగ వలసిన ప్రగతి నమోదు కావడం లేదు. ప్రకృతిలో సగం అయిన మహిళాశక్తియుక్తులను కూడా ఈ రంగంలో వినియోగిస్తే సత్వర సత్ఫలితాలు వస్తాయని గమనించాలి. నేడు విద్యాలయాల్లో సైన్స్-టెక్నాలజీ విద్యను అభ్యసించే బాలికలు, యువతుల సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. ఈ మధ్య కాలంలో సైన్స్ చదివే బాలికలు, యువతుల సంఖ్య కొంత వరకు పెరిగినా సాధించాల్సింది చాలా ఉందని గమనిస్తూ వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించడం అవసరం అని తెలుసుకోవాలి.

**సైన్స్-టెక్నాలజీలో 33-35 శాతం మాత్రమే మహిళలు**

ప్రపంచ తొలి మహిళా నోబెల్ పురస్కార గ్రహీత మేడమ్ క్యూరీ, రసాయనశాస్త్రంలో తొలి డాక్టరేట్ పొంది భారతీయ పరిశోధకురాలు అసిమా చటర్జీ లాంటి కొందరు మహిళలు సైన్స్ లోతులను చూసి తమ వంతు పరిశోధన ఫలితాలను ప్రపంచానికి అందించడం చూసాం. మేడమ్ క్యూరీ రెండు నోబెల్ బహుమతులను పొందిన ఏకైక మహిళగా చరిత్ర సృష్టించారు. సైన్స్ రంగంలో వెలుగొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని నేటి ప్రపంచ వనితలు సైన్స్ రంగాన్ని ఎంచుకొని మహోన్నత శిఖరాలను తాకే విధంగా తమ వైజ్ఞానిక పరిణతిని ప్రదర్శించాలనే సందేశం ఇవ్వడానికి, నేటి యువతులను సైన్స్ వైపు ఆకర్షించడానికి ఐరాస- యూనిసెఫ్ చొరవతో 2015 నుంచి ప్రతి ఏట సైన్స్లో మహిళలు, బాలికల అంత ర్జాతీయ దినోత్సవాన్ని పాటించడం కొనసాగుతున్నది. పాఠశాలలో బాలికలు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు,



తల్లితండ్రులు, పౌర సమాజం, శాస్త్ర సాంకేతిక శాస్త్రజ్ఞుల సంఘాలు, ప్రభుత్వాలు, సంబంధిత వర్గాలు ఐక్యతతో నడుంబించి బాలికలు/యువతుల దృష్టిని స్టెమ్- ఎస్టిఈఎం- సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమాటిక్స్ రంగాల వైపు మరల్చే ప్రయత్నాలు చురుకుగా చేయడం ద్వారా మరింత వేగంగా వైజ్ఞానిక పరిశోధన ప్రగతి నమోదు అవుతుందని ప్రచారం చేయడం జరగాలి. నేడు 33 శాస్త్రం మహిళా శాస్త్రజ్ఞులు, 35 శాతం యువతులు స్టెమ్ రంగంలో కొనసాగుతున్నారని, దీనిని 50 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని పురుషాధిక్య సమాజం బేషరతుగా ఒప్పుకోవాలి.

**సైన్స్-టెక్నాలజీ రంగంలో 'ఆమె' నైపుణ్యం**

సైన్స్-టెక్నాలజీ (స్టెమ్) రంగంలో లింగ సమానత్వ సాధన సాకారం కావడానికి కావలసిన ప్రచారం, తగు ప్రోత్సాహం ఇవ్వడానికి ప్రతి ఏట11 ఫిబ్రవరిన సైన్స్లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం నిర్వహిస్తున్నారు.

2026 నిర్వహిస్తున్న 'సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం' ఇతివృత్తంగా సైన్స్-టెక్నాలజీ రంగా తలుపులు తెరిచి ప్రణాళికలు ప్రభావం చూపడం...స్టెమ్‌విద్యలో లింగ అసమా నతల తగ్గింపు అనే అంశాన్ని తీసుకొని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. 1901 నుంచి 2024 వరకు 1,012 మంది శాస్త్రజ్ఞులు నోబెల్ బహుమతులను పొందగా, అందులో 64 మంది మాత్రమే మహిళా శాస్త్రవేత్తలు ఉండడం విచారకరం. ఇప్పటి వరకు సైన్స్ రంగాల్లో 976 (28 సంస్థలు అదనం) మంది సైంటిస్టులు నోబెల్ బహుమతులు పొందగా, అందులో 25 మంది మాత్రమే మహిళలు ఉండడం గమనార్హం.

మెడిసిన్ రంగ నోబెల్ బహుమతుల్లో 5.6 శాతం, రసాయన శాస్త్రంలో 4.1 శాతం భౌతికశాస్త్రంలో 1.8 శాతం మహిళలు మాత్రమే ఉండడం సోచనీయం. ఈ గణాంకాలు మన ప్రస్తుత పురుష సమాజ కర్తవ్యాన్ని వేలెత్తి చూపుతున్నాయి.

నేటి పౌర సమాజం, ముఖ్యంగా పురుష పుంగవులు తగిన చొరవను చూపుతూ బాలికలను, యువతులను స్టెమ్ రంగాల వైపు ఆకర్షించడం జరగాలి. 'మహిళలకు సైన్స్ అవసరం' కన్న 'సైన్స్‌కు మహిళలు అవసరం' అనే నినాదాన్ని నిజం చేయాలి. సైన్స్-టెక్నాలజీ రంగం మహిళలకు తగినది కాదనే దురభిప్రాయాన్ని చెరి పేసి, చిన్న ప్రయోగశాల నుంచి అనంత అంతరిక్షం వరకు మహిళలు ఎదగడం చూద్దాం.

సైన్స్-టెక్నాలజీ రంగాలకు మహిళలను ఆకర్షిస్తూ, తగు స్కాలర్‌షిప్స్ అందిస్తూ, మహిళా వైజ్ఞానిక శాస్త్రవేత్తల ప్రగతిని గుర్తిస్తూ ముందుకు సాగుదాం. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో 'ఆమె' మేధో సంపత్తిని పెట్టుబడిగా పెడదాం.

**- డా. బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

# డాక్టర్ మాధురిని సత్కరించిన మంత్రి నిమ్మల



**పాలకొల్లు, ఫిబ్రవరి 11,మనం ప్రతినిధి :** పాలకొల్లు పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూపరింటెండెంట్, డాక్టర్ యర్రా మాధురిని బెస్ట్ గైనకాలజిస్ట్ అవార్డును పొందిన సందర్భంగా ఏపీ రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల దుస్సాలువతో డాక్టర్ మాధురిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ చైర్మన్ చిన్నమిల్లి గణపతి, టిడిపి నాయకులు పెచ్చెట్టి బాబు,పొట్నూరి శ్రీనివాస్,సురేష్, గోపి తదితరులు ఉన్నారు.

# పాలకొల్లుకి గర్వంగా నిలిచిన సంధ్యా మెరైన్స్

- గ్రామీణ కుటుంబాలకు బలమైన ఆర్థిక ఆధారం

**భీమవరం, ఫిబ్రవరి 11 మనం న్యూస్ :** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పరిధిలో ఆక్వాకల్చర్ రంగంలో విశిష్ట స్థానాన్ని సంపాదించిన సంధ్యా మెరైన్స్, నేడు పాలకొల్లుకి, పాలకొల్లు పరిసర ప్రాంతాలకు గర్వంగా మారింది. పరిశ్రమ అంటే కేవలం వ్యాపారం కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే శక్తి అనే స్ఫూర్తితో ముందుకు సాగుతున్న ఈ సంస్థ వందలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా అందిస్తోంది.

**ఉపాధి ద్వారా కుటుంబాలకు వెలుగు**

సంధ్యా మెరైన్స్లో రొయ్యల శుద్ధి, గ్రేడింగ్, ప్యాకింగ్, కోల్ స్టోరేజ్ వంటి విభాగాల్లో స్థానిక మహిళలు, యువతకు విస్తృత ఉపాధి కల్పిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు స్వయం ఆదాయం సంపాదిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు.ఇక్కడ పని దొరకడంతో మా ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు



తగ్గాయి అని పలువురు మహిళా కార్మికులు ఆనందంగా చెబుతున్నారు.నాణ్యతకు కట్టుబాటు అంతర్జాతీయ గుర్తింపు ముడి సరుకు సేకరణ నుంచి ఎగుమతుల వరకు ప్రతి దశలో కఠిన నాణ్యత ప్రమాణాలు పాటించడం ద్వారా సంస్థ విదేశీ మార్కెట్లలో విశ్వాసాన్ని పొందింది. పరిశుభ్రత, భద్రత, ఆధునిక యంత్రాంగం వినియోగం సంధ్యా మెరైన్స్ను ప్రత్యేకంగా నిలబెడుతోంది.

**ఉద్యోగుల సంక్షేమం – సంస్థ ధ్యేయం.**

సురక్షితమైన పని వాతావరణం, సమయానికి వేతనాలు, శిక్షణ కార్యక్రమాలు అందిస్తూ ఉద్యోగుల అభివృద్ధికి సంస్థ ప్రాధాన్యం ఇస్తోంది. నైపుణ్యాభివృద్ధి శిక్షణల ద్వారా యువతకు మరింత స్థిరమైన భవిష్యత్తుకు బాటలు వేస్తోంది.స్థానిక ఆర్థిక వ్యవస్థకు చైతన్యం మత్స్యకారులు, ఆక్వా రైతులు, రవాణా రంగానికి చెందిన వారికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పిస్తూ సంధ్యా మెరైన్స్ ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోంది. పరిశ్రమల ద్వారా గ్రామీణాభివృద్ధి సాధ్యమని నిరూపిస్తూ పాలకొల్లు అభివృద్ధి దిశగా ముందుకు నడుస్తోంది.పాలకొల్లు గర్వంగా పేరొందిన సంధ్యా మెరైన్స్, పరిశ్రమల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తూ సామాజిక బాధ్యతను చాటుతోంది. అభివృద్ధి పథంలో పాలకొల్లును ముందుకు నడిపించే శక్తిగా నిలుస్తున్న ఈ సంస్థకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పూలపల్లిలో 15న మహాశివరాత్రి మహోత్సవం



- ఏఎంసీ మాజీ చైర్మన్ గాంధీభవన్‌రాజ్

**పాలకొల్లు, ఫిబ్రవరి 11,మనం ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లా పూలపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత అమృత లింగేశ్వర దేవాలయంలో ఈ నెల 15వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం మహాశివరాత్రి మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనునట్లు ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు,శాశ్వత ధర్మకర్త గొట్టుముక్కలసుశీల దేవి తెలిపారు. 15వ తేదీన ఆదివారం ఉదయం ఐదు గంటల నుంచి పది గంటల వరకు స్వామివారికి రుద్రాభిషేకం అమ్మవారికి కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంతో అద్భుతమైన మహత్యం కలిగిన స్వామివారిని దర్శించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని గాంధీభవన్రాజు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి పాల శ్రీనివాస్, వి శ్రీహరి రాజు, గంట నరసింహమూర్తి పాల్గొన్నారు.

# చీకటి నుండి వెలుగును తెచ్చింది యేసుప్రభువు

- పాస్టర్ జాన్

**ఆచంట, ఫిబ్రవరి 11 మనం న్యూస్ :** చీకటితో నిండిన లోకములో వెలుగును ప్రసరింపజేసి సమస్త మానవాళికి నీతి మార్గములను బోధించి, ఆచరణలో చూపినది యేసుప్రభువేనని అంతర్జాతీయ ప్రసంగీకులు పాస్టర్ జాన్(అమరావతి) అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని బీమలాపురం, గుబ్బల వారి పాలెం తోటలో పాస్టర్ పేతురు ఆధ్వర్యంలో జరిగిన రక్షణ సువార్త ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాస్టర్ జాన్ పాస్టర్ డానియల్(దుబాయ్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాన్ మాట్లాడుతూ నీతి మార్గంలో నడుచుట వలన క్షేమకరమైన జీవితం జీవించవచ్చుని, దేవునికి వ్యతిరేకమైన పనులు చేస్తే దేవుని ఉగ్రతకు లోను కావాల్సి వస్తుందని దానికి ఉదాహరణగా ఇశ్రాయేలీయులను మిద్యానీయులకు అప్పగి ంచడం ద్వారా వారికి కలిగిన నష్టం గ్రహించి దేవునికి



మొరపెట్టినప్పుడు గిద్యోను ద్వారా ఇచ్చిన జయమును సాదృశ్యంగా చూడవచ్చున్నారు. ప్రస్తుతం సమాజంలో యవ్వనస్తులు సెల్ఫోన్లో అశ్లీలతకు, మద్యానికి, డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని, తద్వారా యవ్వన జీవితమును మధ్యలోనే ముగించి మరణానికి చేరువవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, క్రీస్తు ఆధ్యాత్మిక బోధనల ద్వారా నేటి సమాజంలో కులమతాల కతీతంగా అనేకమంది జీవితాలు మంచి మార్గంలో ఉంటున్నాయని, ప్రతి ఒక్కరు గ్రహించి ఉత్తమమైన క్రీస్తు మార్గంలో నడవాలని సూచించారు. పాస్టర్ డేనియల్ మాట్లాడుతూ ఈ లోక యాత్ర ఎప్పుడు ముగుస్తుందో తెలియని పరిస్థితిలో ప్రతి ఒక్కరు ఉన్నారని కాబట్టి వివేచనతో కూడిన ఆధ్యాత్మిక మార్గమును ఎంచుకొని తమ పాప జీవితమును విడిచి రక్షణతో కూడిన ఉత్తమమైన ముక్తి మార్గానికి చేరువయ్యేలా తమ నడవడిక మార్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో వల్లూరు ఏరియా, పోడూరు మండల యూపీఏ పాస్టర్స్ జోగి లాజరస్, జి ఎస్ కుమార్, గుత్తుల సాల్మన్ దొర, జ్యోతి బాబు, రాజేష్, రత్నరాజు, సిర్రా బాలాజీ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మలకు మహాశివరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



**పాలకొల్లు, ఫిబ్రవరి 11,మనం ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో ఈనెల 15వ తేదీన జరిగే మహా శివరాత్రి మహోత్సవం ఆహ్వాన పత్రికను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు ఆ దేవాలయ ఉత్సవ కమిటీ అందజేసింది. మంత్రి నిమ్మలకు ఆహ్వాన పత్రికను అందజేసిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ వట్టంగనేశ్వరరావు, ధర్మకర్త బాసిన గుణేశ్వరరావు, ట్రెజరర్ బాసిన సత్యనారాయణ, కార్యదర్శి మానెం బసవరాజు ఉన్నారు.



# ప్రజల విశ్వాసాన్ని నిలుపుకుంటాం

- పొత్తూరి రామరాజు

**నరసాపురం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం కార్యకర్తల బాధ్యత అని నరసాపురం నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. బుధవారం పట్టణంలోని ఆరో వార్డు గంట్లమ్మ ఆలయం వద్ద వార్డు అధ్యక్షుడు రెడ్డి సూర్యనారాయణ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పొత్తూరి రామ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కార్యకర్తల ఐక్యత అత్యంత అవసరమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు. డ్రైనేజీ, విద్యుత్, ఇళ్ల పట్టాలు, ఇంటి లోన్లు, పారిశుద్ధ్యం, పెన్షన్లు తదితర సమస్యలను వార్డు ప్రజలు రామరాజు దృష్టికి తీసుకు వచ్చారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఆయా సమస్య లను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటా మని రామరాజు హామీ ఇచ్చారు. ప్రజల విశ్వాసాన్ని నిలుపు కోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడు తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, సీనియర్ నాయకులు అధికారి అనంతరామారావు, కోరాడ పాపారావు, పెంద్ర శ్రీనివాస్, దివి వెంకటేశ్వరావు, తుమ్మలపల్లి లక్ష్మీ నారాయణ, సిందాడి నిరీక్షణరావు, గంధం సత్యబాబు, సాకేటి రమణ, నాగిడి రాంబాబు, పట్నాల జగన్ పాల్గొన్నారు.


# విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని చదవాలి



- తోట సీతారామలక్ష్మి

**భీమవరం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** పట్టుదల ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది ఏమీ లేదని విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక పిఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో 200 మంది పదవతరగతి విద్యార్థులకు తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు గొలగాని రమేష్ సౌజన్యంతో స్టడీ మెటీరియల్స్ ను అందించారు. ఈ సందర్భంగా సీతారామలక్ష్మి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధించే లక్ష్యంతో చదవాలని ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని నాణ్యమైన విద్యాబోధన అందుతుందని అన్నారు. తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారధి,రాష్ట్ర కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని, చదువుతో గౌరవం, విలువ లభిస్తాయని అన్నారు. గొలగాని రమేష్ మాట్లాడుతూ అన్నింటిలో కన్నా విద్య ఎంతో గొప్పదని అలాంటి విద్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని విద్యతోనే ఉజ్వల భవిష్యత్ అని, విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో 200 మంది పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇందుకూరి రామ లింగరాజు, మద్దుల రాము, మైలబత్తుల ఐజాక్ బాబు, మాదాసు కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# మ్యుటేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలి



- కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నరసాపురం, ఫిబ్రవరి 11 (మనం న్యూస్):** వివాదాలకు తావు లేకుండా మ్యుటేషన్ ప్రక్రియను పక్కాగా నిర్వహించాలని పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ సిహెచ్. నాగరాణి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించి కొన్ని భూమి, స్థిరాస్తిలకు సంబంధించి యజమాన్యంలో మార్పులను ప్రభుత్వ రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసే ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ మ్యుటేషన్ మ్యుటేషన్ అనేది భూమి యజమాన్యంలో మార్పు వచ్చినప్పుడు ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేసే ముఖ్యమైన ప్రక్రియని అన్నారు. ఇది చట్టబద్ధ హక్కుకు ప్రత్యామ్నాయం కాకపోయినా, పరిపాలనా పరంగా చాలా అవసరమని అన్నారు. భూమి కొనుగోలు చేయడం, వారసత్వం రావడం జరిగిన వెంటనే మ్యుటేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. భూమి లేదా ఆస్తి యజమాని మారినప్పుడు, ఆ మార్పును గ్రామ, మండల రెవెన్యూ రికార్డుల్లో మ్యుటేషన్ చేయించాల్సి ఉంటుందని ప్రభుత్వ రికార్డుల్లో కొత్త యజమాని పేరు నమోదు కావడం వల్ల పన్నులు చెల్లించడం, పాసు బుక్కులు పొందడం వంటివాటికి సులువుగా ఉంటుందన్నారు. మ్యుటేషన్ ప్రక్రియకి సంబంధిత మండల రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని లేదా ఆన్లైన్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ డీడ్ కాపీ, పాత పట్టాదారు పాసుబుక్ ఆధార్, గుర్తింపు పత్రాలు, వారసత్వ ధృవపత్రం సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో దాసిరాజు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఏర్పాట్లపై ఆర్డీవో సమీక్ష



**కాత్రేనికోన, ఫిబ్రవరి 11,మనం ప్రతినిధి:** కాత్రేనికోన మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం దక్షిణ కాశి గా పిలవ బడే కుండలేశ్వరంలో రానున్న మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ముదస్తు ఏర్పాట్లను అమలాపురం ఆర్డీవో మాధవి బుధవారం పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, స్నానాల రేవు, భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు వంటి ప్రధాన ప్రాంతాలను ఆమె సందర్శించి పరిస్థితిని అంచనా వేశారు. మహాశివరాత్రి పర్వదినం రోజున కుండలేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు సుమారు లక్షమంది వరకు భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్న నేపథ్యంలో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీవో మాధవి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధమైన దర్శన ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రత్యేకంగా స్నానాల రేవు వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచడంతో పాటు, పడవలను కూడా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే పారిశుద్ధ్యం విషయంలో నిర్లక్ష్యం అసలు సహించబోమని హెచ్చరించిన ఆర్డీవో, ఆలయ పరిసరాలు, రేవు ప్రాంతం, అన్నదానం జరిగే ప్రదేశాల్లో స్వచ్ఛతను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు. చెత్త సేకరణకు ప్రత్యేక బృందాలను నియమించి, తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీటి ట్యాంకులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణ, వైద్య శిబిరాలు, అత్యవసర సేవలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై కూడా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఆమె అధికారులకు తెలిపారు. భక్తులు సురక్షితంగా, సౌకర్యవంతంగా మహాశివరాత్రి ఉత్సవాలను జరుపుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆర్డీవో మాధవి స్పష్టం చేశారు.తసిల్దార్ రవి కిరణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగిడి నాగేశ్వర రావు డీసీ చైర్మన్ ఆకాశం శ్రీనివాస్,మార్గదర్శి త్సవటపల్లి నాగేంద్ర రావు, పి ఎస్ ఎన్ రాజు (విలేకరి రాజు) నాయకులు దండ్రుప్రోలు సత్యం, బొమ్మిడి లింగేశ్వర రావు , గంగమల్ల వీరభద్ర రావు,ఎంపీడీవో బి రాజేశ్వర రావు, సిఐ ఎం మోహన్ కుమార్, ఎస్ ఐ అవినాష్ ఏఈలు శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం రమేష్, ఎఫ్ డి ఓ చలపతి వైద్యాధికారి పి నీలిమ కుండలేశ్వరం దేవస్థానం ఈవో కొర్లపాటి సూర్య వెంకట దుర్గా సొసైటీ చైర్ పర్సన్ గంగమల్ల రవి కుమార్,డిప్యూటీ ఎంపీడీవో నున్న శంకర్ నారాయణ,మోకా అప్పాజీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్ కే దుర్గా,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరించిన కలెక్టర్




**కాత్రేనికోన, ఫిబ్రవరి (మనం న్యూస్):** మనం ప్రతినిధి: భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుంచి 13వ తారీకు వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం ఈ మేరకు వారోత్సవాల ప్రచార గోడ పత్రికను ఆయన చాంబర్ నందు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకో గలుగుతారన్నారుభారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ( ఆర్ బి ఐ ) ఫిబ్రవరి 9 నుంచి 13వ తారీకు వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అంశాల పట్ల సమగ్రమైన అవగాహనను వారం రోజులపాటు విస్తృత ప్రచారం ద్వారా పెంపొందిం చాలన్నారు ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసు కోవడంలో ఆర్థిక అక్షరా స్యత కీలక పాత్ర పోషి స్తుందని పేర్కొన్నారు సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలు జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందడం, ఇకేవైసీ చేయించడం అలాగే సెంట్రలైజ్డ్ కేవైసీ రిజిస్ట్రీ మరియు బ్యాంకు డిపాజిట్ల పైన ప్రజల్లో అవగాహన కల్పించాల న్నారు .అలాగే ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత మైనటువంటి ఆర్థిక ప్రవర్తన పైన అవగాహన కల్పించడం,డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, ఆన్లైన్ మోసాలు, ఆన్లైన్ నేరాలు, సైబర్ సెక్యూరిటీ ఇన్సూ రెన్స్, మరియు పెన్షన్ పథకాల పైన అవగాహన కల్పించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజ ర్ కేశవ వర్మ పాల్గొన్నారు.

# అనుమతులు లేనిదే మట్టి, ఇసుక తవ్వకాలు చేపట్టరాదు

**కాత్రేనికోన , ఫిబ్రవరి, 11 మనం ప్రతినిధి :** మండలం పరిధిలో ఏ విధమైన మట్టి, ఇసుక తవ్వకాలుగాని, రవాణా గాని జరపరాదని తహసీల్దార్ రవి కిరణ్ తెలిపారు మైన్స్ మరియు సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందిన పిమ్మట మాత్రమే తవ్వకాలకు అనుమతించబడునని లేనియెడల సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేసి సంబంధిత వాహనములు, త్రవ్వక పనిముట్లను సీజ్ చేయడం జరుగుతుందని కాత్రేనికోన తహసీల్దార్ వి రవి కిరణ్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## డిజిటల్ అరెస్ట్ – సైబర్ క్రైమ్‌పై ఉక్కు పాదం

### విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధిః** డిజిటల్ అరెస్ట్ మోసం వృద్ధుడికి ముంబై పోలీస్ అని ఫోన్ చేసి, తనపై మనీ లాండరింగ్ కేసు రిజిస్టర్ అయినది అని బెదిరించి, మోసం చేసి 66 లక్షలు దోచుకున్న కేసు లో ఒక ముఠా సభ్యుడుని విశాఖపట్నం సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు. అరెస్ట్ చేశారు కేసు వివరాల్లోకి వెళితే విశాఖపట్నం జిల్లాకు చెందిన ఒక రిటైర్డ్ ఉద్యోగికి ఒక అపరిచిత వ్యక్తీ వాట్సాప్ కాల్ చేసి డిపాజిటర్స్ ప్రొటెక్షన్ బోర్డ్, ముంబై ప్రెసిడెంట్ పరిచయం చేసుకుని, నీపై కొలాబా పోలీస్ స్టేషన్, ముంబై లో మనీ లాండరింగ్ కేసు రిజిస్టర్ అయినది చెప్పి, ఆ సంబంధిత అధికారికి కాల్ బదిలీ చేస్తానని, ఆ కాల్ను మహారాష్ట్ర పోలీస్ డిఐజి వికాస్ శర్మ అని చెప్పుకున్న మరొక వ్యక్తికి బదిలీ చేశారు. అతను సదరు బాదితుడు పేరు మీద కెనరా బ్యాంకులో ఒక ఖాతా తెరిచానని, ఆ ఖాతా ద్వారా కోట్లాది రూపాయల మనీ లాండరింగ్ జరిగిందని, దీనికి సంబంధించి గౌరవ సుప్రీం కోర్ట్ అరెస్ట్ వారెంట్ జారీ చేసిందని బెదిరించి, దర్యాప్తులో భాగముగా భాదితున్ని ఎవరితోనూ మాట్లాడవద్దని, ఒంటరిగా ఉంటూ నిరంతరం వీడియో కాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించి, 05 రోజుల పాటు తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేశారు. అనంతరం భాదితున్ని బెదిరించి 66 లక్షలు వారి యొక్క మ్యుల్ బ్యాంకు అకౌంట్స్ లోకి ట్రాన్స్ఫర్ చేయించుకొని మోసగించారు.ఈ కేసులో దర్యాప్తు లో భాగముగా డిజిటల్ అరెస్ట్ కేసులో బాధితులచే మోసపురితముగా డబ్బులు వేయించుకొని త్వరితగతిన అమౌంట్ను వివిద వివిద అకౌంట్స్ కు ట్రాన్స్ఫర్ చేసి, విత్రి చేసే ముంబై కి చెందిన గ్యాంగ్ తోచేతులు, కమిషన్ నిమిత్తం ఫర్మ్ పేరు మీద మ్యుల్ బ్యాంకు ఎకౌంటు ఓపెన్ చేసి, ముంబైకి వెళ్లి ఆ అకౌంట్స్ లో ఫ్రాడ్ ట్రాన్సక్షన్ చేయించిన గుంటూరుకు చెందిన చాగంటి గౌతమ్(40) వ్యక్తి ని అరెస్ట్ చేయడం జరిగింది. అతని ఎకౌంటు లోసుమారు 05 కోట్ల ట్రాన్స్ క్షన్ జరిగింది.₹హెచ్చరిక₹ సిటీ నగర ప్రజలకు సైబర్ క్రైమ్ పోలీసు వారి సమాచారం తస్మాత్ జాగ్రత్త ప్రజలేవరు తెలియని ఫోన్ నెంబర్ నుండి ఫోన్ వచ్చి డిజిటల్ అరెస్ట్ లో మీ పేరు మీద కొరియర్ బుక్అయ్యింది అని చెబితే నమ్మవద్దు.అలానే ఆ పార్సెల్ లో చట్టవిరుద్ధ వస్తువులు, మాదక ద్రవ్యాలు ఉన్నాయి, మిమ్మల్ని ఆన్లైన్ లో ఇన్వెస్టిగేషన్ చేయాలి స్కైప్ వాట్సాప్ లేదా ఇతర మాధ్యమాలలో వీడియో కాల్ చేయమని చెబితే చేయవద్దు..మీ ఎకౌంటు లో మని లాందేరింగ్ జరుగుతుంది, ఆర్బిఐ తో వెరిఫై చేయాలి అని చెప్పి మీ అమౌంట్ నుండి వారి ఎకౌంటు కు డబ్బులు ట్రాన్స్ఫర్ చేయమని చెబితే చేయవద్దు.ఏదైనా మోసానికి గురైతే 1930 కికాల్ చేసి ఫిర్యాదు చేయండి.ఏదైనా మోసానికి గురైతే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేయండి, విశాఖపట్నం సిపి గారి ప్రత్యేక నంబర్ 7995095799 కుసమాచారం ఇవ్వండనీ పోలీసులు కోరారు.

## నేడు పారిశుద్ధ్య కార్మికుల సమ్మె

### నివాసితులు వ్యర్థాలు బహిరంగ ప్రదేశాలలో వేయరాదు

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 11ః** ఫిబ్రవరి 12న అనగా గురువారం దేశవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు సమ్మెలో పాల్గొంటున్నందున మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు తమ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వేయరాదని బుధవారం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ నగర ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. జీవీఎంసీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు ఫిబ్రవరి 12 అనగా గురువారం సమ్మెలో పాల్గొంటున్న కారణంగా విధులకు హాజరు కానందున ఆరోజు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయరాదని, మరుసటి రోజు ఫిబ్రవరి 13 శుక్రవారం తమ వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు లేదా క్లాప్ వాహనాలకు వ్యర్థాలను అందించగలరని జీవీఎంసీ కమిషనర్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర బడ్జెట్ 'వికసిత్ భారత్' దిశగా ముందడుగు

- కాకినాడ పోర్టు నిర్మాణానికి కేంద్రం సహకరించాలి
- 'స్కిల్ డెవలప్మెంట్' కు బడ్జెట్ లో కేటాయింపులు పెంచడం అభినందనీయం
- లోక్ సభ లో బడ్జెట్ పై జరిగిన చర్చలో ప్రసంగించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ,ఫిబ్రవరి 11:** 2026-27 ఆర్థిక సంవత్సరానికి ఇటీవల పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ దిశగా ముందడుగు అని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అభివర్ణించారు. బుధవారం లోక్ సభ లో కేంద్ర బడ్జెట్ పై జరిగిన చర్చలో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడానికి కేంద్ర బడ్జెట్ కీలక మార్గదర్శకంగా నిలుస్తుందని, ఈ బడ్జెట్ దేశ భవిష్యత్తు అభివృద్ధికి దిశానిర్దేశం చేసే వ్యూహాత్మక ప్రణాళికన్నారు. బడ్జెట్లో పోర్టులు, షిప్పింగ్ శాఖకు కేటాయింపులు 3,470 కోట్లు నుండి 5,164 కోట్లకు పెంచడం అభినందనీయమని, రూ. 1000 కోట్లతో ఏర్పాటుచేసిన మారిటైం డెవలప్మెంట్ ఫండ్ ద్వారా తీర ప్రాంతాల్లో షిప్ బిల్డింగ్, పోర్ట్ ల ఆధునికరణకు మరింత బలాన్ని చేకూరుస్తుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. అలాగే యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపరిచేందుకు బడ్జెట్లో స్కిల్ డెవలప్మెంట్ శాఖ కు 62 శాతం కేటాయింపులు పెంచడం హర్షణీయమన్నారు. వీధి వ్యాపారులకు రుణాలు అందించే 'పీఎం స్వానిధి' పథకానికి బడ్జెట్లో కేటాయింపులు 373 కోట్ల నుండి 900 కోట్లకు పెంచడం ద్వారా మరింతమంది చిరు వ్యాపారులకు మేలు జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా కాకినాడ జిల్లాలో సుమారు 33,000 మందికిపైగా వీధి వ్యాపారులకు రుణాలు మంజూరయ్యాయి అని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టిందన్నారు. ఏపీలో ౖఖఖ్గి-ఐఐఐ ద్వారా రికార్డు స్థాయిలో 3,200 కి. మీ పైగా రహదారులు, 77 వంతెనల నిర్మాణానికి అనుమతి లభించిందని, ఏపీ లో రహదారుల నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్రాన్ని అభ్యర్థించారు.

అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక కృషితో కాకినాడ గేట్ వే పోర్టు నిర్మాణం 33 శాతం పూర్తవ్వగా, ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కాకినాడ పోర్టు పూర్తయితే మరో 16ఙఖీఅ సామర్థ్యం పెరుగుతుందన్నారు, అలాగే షిప్ బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ స్కీం, మారి టైం డెవలప్మెంట్ ఫండ్ వంటి కేంద్ర పథకాల ద్వారా కాకినాడలో పోర్ట్ మరియు షిప్ బిల్డింగ్ యూనిట్ కు ఏర్పాటుకు సహకరించాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సామాన్యుడి ఆశలను ప్రతిబింబేలా, అభివృద్ధి చివరి వ్యక్తికి చేరేలా వ్యూహాత్మక ప్రణాళికతో రూపొందించిన కేంద్ర బడ్జెట్ కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

## కోటి విరాళం ఇచ్చి దాతృత్వం చాటుకున్న డాక్టర్ లమ్మత విశ్వనాథం



**టెక్కలి : ఫిబ్రవరి : 11 : మనం న్యూస్ :** 1966 వ సంవత్సరంలో సంతబొమ్మాళి మండలం , దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యనభ్యసించిన ఎన్నారై డాక్టర్ లమ్మత విశ్వనాథం ఆడిటోరియం నిర్మాణానికి కోటి రూపాయలు విరాళం ఇచ్చి తన దాతృత్వం చాటుకున్నారు. బుధవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా , టెక్కలి నియోజకవర్గం , సంతబొమ్మాళి మండలం , దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1966 వ సంవత్సరం పదివతరగతి పూర్వపు విద్యార్థుల కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లమ్మత విశ్వనాథ పాల్గొన్నారు. అమెరికాలో స్థిరపడిన డాక్టర్ లమ్మత విశ్వనాథపురం జీవిత గమనాన్ని జీవనయానం కాశీ పురంలో మొదలై అనే పేరున ఆత్మకథగా చింతాడ కృష్ణారావు రచించారు. రచయిత కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండుగోపాలపురం పూర్వ విద్యార్థి కావడం గమనార్హం. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని

కోత మహాలక్ష్మి , అప్పన్న మెరియల్ సర్వీసు ఆర్గనైజషన్ సంస్థ నిర్వహించగా, పుస్తకాన్ని ఎల్ ఎల్.నాయుడు . ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అప్పటి 1961 పదవ తరగతి బ్యాచ్ 18 మంది లో కొంతమంది పరమపదించగా మిగిలిన 13 మంది బుధవారం అపూర్వ కలయిక 60 సంవత్సరాల క్రితం జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ పాఠశాలకు విచ్చేసి ఈపుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లమ్మత విశ్వనాథం మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతుగా ₹ఒక కోటి రూపాయలు విరాళాన్ని ఆడిటోరియం₹ నిర్మాణానికి వెచ్చించవలసిందిగా కోరుతూ ప్రకటించారు. దీని పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కోత చిన్నబాబు, కార్యదర్శి కోత.మధుసూదనరావు, ధర్మారావు, సతీష్, వాసు మాస్టర్, ప్రదానోపాధ్యాయులు పిట్ట.గంగన్న ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, జె.శ్రీనివాసరావు, మురళీధర రాజు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధరు, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## లేడీస్ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా ఆచార్య ఆశాలత నియామకం



**విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 10:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆరట్స్ కామర్స్ కళాశాల బాలికల హాస్టల్ (మహారాణిపేట) చీఫ్ వార్డెన్ గా ఎకనామిక్స్ విభాగం ఆచార్యులు డి. ఆశాలత నియమితులయ్యారు.

బుధవారం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను ఆచార్య ఆశాలత స్వీకరించారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన వాతావరణంలో, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించే విధంగా నిరంతర పర్యవేక్షణతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జాలాది రవి పాల్గొన్నారు. అనంతరం ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, పలువురు ఆచార్యులు ఆచార్య ఆశాలతను అభినందించారు

# రహదారి భద్రత, నేర నియంత్రణకు పట్టణంలో ఆకస్మిక తనిఖీలు

### విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం, ఫిబ్రవరి 11 (మనంన్యూస్)ః** విజయనగరం పట్టణంలో ఫిబ్రవరి 11న ముందుగా గుర్తించిన 140 ప్రాంతాల్లో సాయంత్రం 4గంటల నుండి 7గంటల వరకు ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. డిఎస్పీల ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేకంగా చేపట్టగా, జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తనిఖీలను స్వయంగా పర్యవేక్షించారు. రహదారి భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, నిబంధనలకు విరుద్ధంగా వాహన పత్రాలు సక్రంగా లేని వాహనాలను సీజ్ చేయడం, హెల్మెట్ ధరించని వారిపై కేసులు నమోదు చేసామన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - విజయనగరం పట్టణంలో వాహన తనిఖీలు చేపట్టేందుకు 140 ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో సుమారు 1000 మంది పోలీసు అధికారులు మరియు సిబ్బందిని వినియోగించామన్నారు . ఈ తనిఖీల్లో వాహన పత్రాలు సక్రమంగా ఉన్నవి, లేనిది గుర్తించి, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లను మార్పులు చేసి, శబ్ద కాలుష్యంకు కారణమవుతున్న వాహనాలను కూడా సీజ్ చేస్తామన్నారు. మైనరు డ్రైవింగు, హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన వారిపైన కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వాహన తనిఖీల్లో ప్రజలకు రహదారి భద్రత పట్ల కూడా అవగాహన కల్పించి, హెల్మెట్ ధారణ ఎంత ప్రయోజనకరమో వాహనదారులకు వివరించామన్నారు. రహదారి భద్రతకు ప్రాధాన్యత కల్పిస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలుశిక్ష విధించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదాలు జరగకుండా లైన్ డిపార్టుమెంట్స్ సహకారంతో రహదారుల ప్రక్కన ఉన్న మొక్కలను తొలగిస్తున్నామని, ప్రమాదాలకు కారణమవుతున్న రహదారులను గుర్తించి, ఆయా డిపార్టుమెంట్స్ దృష్టికి తీసుకొనివెళ్ళి, మరమ్మత్తులు చేపట్టే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. రహదారి భద్రత నియమాలు పాటించిన, హెల్మెట్ దరించిన వాహనదారులను జిల్లా ఎస్పీ అభినందించారు. జిల్లా ఎస్పీ వాహన తనిఖీలను స్వయంగా పర్యవేక్షించి, తల్లి జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మనిస్తుందని హెల్మెట్ ప్రాధాన్యతను ప్రజలకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ వివరించారు. రోడ్డు ప్రమాదాల్లో చాలా మంది హెల్మెట్ ధరించకపోవడం వలన తలకు గాయాలై ప్రాణాలు పోవడంతో ఆ కుటుంబ జీవితం చిన్నాభిన్నం అవుతుందన్నారు. రహదారి భద్రతా నియమాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాలు నివారించుటకు త్వరలో నో హెల్మెట్ - నో పెట్రోల్ అనే నినాదాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

విజయనగరం పట్టణంలో కోట జంక్షను, మూడు లాంతర్లు, గంట స్థంభం వద్ద వాహన తనిఖీలను జిల్లా ఎస్పీ సందర్శించి, తనిఖీలు జరుగుతున్న తీరును స్వయంగా పర్యవేక్షించారు. రహదారి ప్రమాదాలు జరిగిన సమయంలో బాధితుల ప్రాణాలను కాపాడేందుకు గోల్డెన్ అవర్లో తీసుకొని వెళ్ళినట్లయితే, వారిని ప్రభుత్వం గుర్తించి, రూ. 5వేలు నగదును ప్రోత్సాహకంగా అందిస్తుందని, వారిపై ఎటువంటి వేధింపులు ఉండవని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ స్పష్టం చేసారు. ఈ తనిఖీల్లో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిఎస్పీలు ఆర్.గోవిందరావు, జి. భవ్య రెడ్డి, ఎస్.రాఘవులు, డిపిడిసి డిఎస్పీ వీరకుమార్, పలువురు సిఐలు, ఆర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పీడియాట్రిక్ ఐసీయూకు రూ.48 లక్షల విలువైన ఆధునిక మాక్వెట్ వెంటిలేటర్ల విరాళం



**విశాఖపట్నం:** ఆంధ్ర మెడికల్ కాలేజ్ అలుమ్నీ సంఘం ఎఎంసీఎఎన్ఎ, ఏఎంసీ 1966 బ్యాచ్ ఆధ్వర్యంలో కింగ్ జార్జ్ హాస్పిటల్ (ఓఎఐ), ఆంధ్ర మెడికల్ కాలేజ్ పరిధిలోని పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌కు సుమారు 48 లక్షల విలువైన ఆరు అత్యాధునిక మాక్వెట్ వెంటిలేటర్లు విరాళంగా అందజేశారు. ఈ వెంటిలేటర్లను ఏఎంసీ 1966 బ్యాచ్‌కు చెందిన ప్రముఖ అలుమ్నీ సభ్యులు డా. నాగుల సీతారామయ్య గారు మరియు డా. జి. గురుప్రసాద్ గారు అందజేశారు. హ్యూమిడిఫయర్ వ్యవస్థలు, ఆధునిక శ్వాసక్రియ మద్దతు సాంకేతికతతో కూడిన ఈ వెంటిలేటర్లు అత్యవసర స్థితిలో ఉన్న శిశువులు, పిల్లలకు సమర్థవంతమైన చికిత్స అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీని ద్వారా చికిత్స నాణ్యత మెరుగుపడి, అనారోగ్య భారం తగ్గించడంలో గణనీయమైన ప్రయోజనం చేకూరనుంది.

ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గారు వెంటిలేటర్లను అధికారికంగా ప్రారంభించి పీడియాట్రిక్ ఐసీయూ విభాగానికి అందజేశారు. ప్రభుత్వ వైద్య సంస్థలను బలోపేతం చేయడంలో అలుమ్నీ భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొంటూ, ఈ సేవా కార్యక్రమాన్ని కలెక్టర్ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చాన్సలర్, మాజీ డీఎంఈ డా. టి. రవి రాజు గారు, అలాగే వైద్యరంగ ప్రముఖులు డా. పి.వి. సుధాకర్ గారు, డా. టి. రాధ గారు, డా. పెదవీరాజు గారు, డా. వి.వి.జి. మోహన్ గారు తదితరులు పాల్గొన్నారు.

పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా. బి.ఎస్. చక్రవర్తి గారు మాట్లాడుతూ, ఈ ఆధునిక వెంటిలేటర్ల చేరికతో పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ సేవలు మరింత బలపడతాయని, రోగులకు మెరుగైన చికిత్సతో పాటు విద్యార్థుల శిక్షణకు కూడా ఇది ఎంతో ఉపయుక్తమని తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ఏఎంసీ 1966 అలుమ్నీ సభ్యులకు, అఋఇఊఅ ప్రతినిధులకు, జిల్లా పరిపాలనకు మరియు సంస్థ నాయకత్వానికి పీడియాట్రిక్స్ విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా కింగ్ జార్జ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఐ. వాణి గారు, అఋఇఊఅ ప్రతినిధులకు మరియు ఏఎంసీ 1966 బ్యాచ్ సభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రికి పటిష్ట ఏర్పాట్లు

- భద్రత, మౌలిక వసతుల కల్పన, ఇతర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 11 :** అప్పికొండ సోమేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 15వ తేదీన జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. బుధవారం ఉదయం తన ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఆయన పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు.

మహాశివరాత్రి సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చే అవకాశం ఉన్నందున భద్రత, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, వైద్య సదుపాయాలు వంటి అన్ని మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు సక్రమంగా ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైన చోట తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

విశాఖపట్టణం ఆర్డీవో సుధాసాగర్, డీఎంహెచ్వో జగదీశ్వరరావు, ఎండోమెంట్ అధికారులు, ఆలయ ఈవో పద్మావతి, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హోటల్ యజమానులతో సిపి సమావేశం



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి:** విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా ఐ.ఎఫ్.ఆర్, మిలాన్, ఐయాన్స్-కాన్ క్లేవ్ అఫ్ చీఫ్స్ నిర్వహించనున్న నేపథ్యంలో నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, నగరంలో గల హోటల్ యాజమాన్యం, ప్రతినిధులతో బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. నగర పోలీసు సమావేశమందిరం లో నిర్వహించిన ఈ సమావేశం లో విశాఖపట్నం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గల సుమారు 100 మంది హోటల్ యాజమాన్యం మరియు ప్రతినిధులతో పాటుగా డిసిపీ-01, డిసిపీ-02, ఫారినర్స్ రీజనల్ రిజిస్ట్రేషన్ అధికారులు, స్పెషల్ బ్రాంచ్అధికారులు, ఏ.డి.సి.పిలు, ఏ.సి.పి లు, సి.ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. నగరంలో రానున్న రోజుల్లో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు పర్యాటకుల భద్రత దృష్ట్యా పలు కీలక ఆదేశాలను జారీ చేశారు.ప్రతీ హోటల్ కు లైసన్ ఆఫీసర్ గా హోటల్ యొక్క సెక్యూరిటీ అధికారి ఒకరు తప్పనిసరిగా ఉండాలని, వారు సంబంధిత పోలీసు, నేవీ అధికారితో ఎల్లవేళలా సమన్వయముతో ఉండాలి.విదేశీ ప్రతినిధుల చెక్-ఇన్ నిబంధనలు అన్ని తప్పనిసరిగా అమలుపరచాలి, వారు వచ్చిన 24 గంటల లోపు ఫామ్-ఐఐఐ (పాత ఫామ్-సి) ను తప్పనిసరిగా అందజేయాలి.

ప్రతి హోటల్ ప్రవేశం వద్ద నిఘ పరికరాలు ఖచ్చితంగా పని చేయాలి, హోటల్ ఆవరణ మొత్తం, ముఖ్యంగా పార్కింగ్ మరియు కారిడార్లలో నిఘా పెంచేలా మెరుగైన సి సి టీవీ కెమెరాలను ఏర్పాటుతో పాటుగా, వాటి బ్యాక్ అప్ సక్రమముగా ఉండాలి.విదేశీ ప్రతినిధుల ఆహారం మరియు పానీయాల కల్తీని అరికట్టడానికి సేకరణ నుండి వడ్డన వరకు కఠినమైన తనిఖీలు చేపట్టాలి. నీటిని ప్రతిరోజూ రసాయన పరీక్ష చేయాలి. హోటల్లో ప్రత్యేక డాక్టర్ల బృందం, వైద్య పరికరాలు మరియు అంబులెన్స్ సిద్ధంగా ఉంచుకోవాలి. అత్యవసర చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రితో ఒప్పందం చేసుకోవాలి,అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేసి, సిబ్బందికి ఫైర్ డ్రిల్స్లో శిక్షణ ఇవ్వాలి. సందర్శకుల వివరాలను సేకరించేటప్పుడు ఎటువంటి అలసత్వం వహించకూడదు,వారి గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తనిఖీ చేయాలి.అత్యవసర పరిస్థితి మరియు తరలింపు

అత్యవసర సమయంలో అతిథులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు హోటల్ ప్లాన్ సిద్ధంగా ఉండాలి మరియు బిల్డింగ్ బ్లూ-ప్రింట్స్ను పోలీసులతో పంచుకోవాలి, అన్ని ఎమర్జెన్సీ ఎగ్జిట్ కీలు పని చేసే స్థితిలో ఉండాలీ హోటల్లో పనిచేసే శాశ్వత మరియు తాత్కాలిక సిబ్బంది అందరికీ పోలీస్ వెరిఫికేషన్ నిర్వహించాలి.విదేశీ ప్రతినిధులు లేదా వివిఐపి లు బస చేసినప్పుడు వారి భద్రత మరియు గోప్యతకు భంగం కలగకుండా చూడాలి. అనుమతి లేకుండా ఫోటోలు లేదా సెల్ఫీలు దిగడం చట్టవిరుద్ధం.నగరాన్ని సురక్షితంగా ఉంచడంలో హోటల్ యాజమాన్యాలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలనీ, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా అసాధారణ పరిస్థితులు లేదా భద్రతాపరమైన ముప్పులు గమనించినట్లయితే, వెంటనే కమిషనర్ గారి నేరుగా సంప్రదించేందుకు 79950 95799 నంబరును అందుబాటులో ఉంటుందని డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., గారు ఈ సందర్భంగా తెలియజేశారు.

# శ్రీశైలానికి వచ్చే భక్తులకు మెరుగైన ఏర్పాట్లు

- దర్శనానికి వచ్చే భక్తులు సంయమనం పాటించాలి
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 11 మనం న్యూస్ః శ్రీశైల బ్రహ్మోత్సవాల సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. బుధవారం శ్రీశైలం కమాండ్ కంట్రోల్ రూంలో జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్‌తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా జిల్లా యంత్రాంగం సమన్వయంతో దేవాదాయ, అటవీ, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలు సమగ్ర చర్యలు చేపట్టాయని తెలిపారు. ఈ ఏడాది కాలినడకన వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. నిన్న ఒక్కరోజే స్వామి, అమ్మవార్లను సుమారు 71 వేల మంది భక్తులు దర్శించుకున్నారని పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం స్పర్శ దర్శనం, అలంకార దర్శనం కోసం వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పర్శ దర్శనానికి కొంత సమయం ఎక్కువగా, అలంకార దర్శనం తక్కువ సమయంలో పూర్తవుతుందని చెప్పారు. అధిక రద్దీ కారణంగా దర్శనానికి సుమారు నాలుగు గంటల సమయం పట్టే అవకాశం ఉన్నందున భక్తులు సహనంతో వ్యవహరించాలని సూచించారు. శ్రీశైలం క్షేత్రానికి వచ్చే ప్రతి భక్తుడు ఆధ్యాత్మిక భావనతో దర్శనానికి వస్తారని, అదే భక్తి భావాన్ని దర్శనం పూర్తయ్యే వరకు కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అలాగే క్షేత్ర పరిశుభ్రతను కాపాడేందుకు భక్తులు ఉపయోగించిన ఆహార పదార్థాల అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులను తప్పనిసరిగా డస్ట్‌బిన్లో వేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రవాణా సౌకర్యం కోసం అదనంగా 460 బస్సులు నడుపుతున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని ఇతర శైవ క్షేత్రాల్లో కూడా ఇదే తరహా ఏర్పాట్లు చేపట్టామని, మహానంది క్షేత్రంలో శివరాత్రి సందర్భంగా సుమారు 30 వేల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్ను తనిఖీ చేసిన కలెక్టర్



శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 11 మనం న్యూస్ః మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి భారీగా తరలివస్తున్న భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని ఆర్టీసీ బస్టాండ్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్సుల ఫ్రీక్వెన్సీ, రాకపోకల సమయాలు, వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సుల షెడ్యూల్ తదితర అంశాలపై ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్లో బస్సులు సమయపాలన పాటిస్తున్నాయా లేదా, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగుతున్నాయా అన్న విషయాలను ప్రయాణికులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి తెలుసుకున్నారు. భక్తులకు స్పష్టమైన సమాచారం అందించేందుకు బస్టాండ్లో సమర్థవంతమైన పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ను ఏర్పాటు చేసి, ఏ బస్సు ఏ ప్లాట్‌ఫారమ్ వద్దకు వస్తుందో, ఏ సమయానికి బయలుదేరుతుందో నిరంతరం ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, భక్తులు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. అలాగే ప్రయాణికులకు కూర్చునే సదుపాయాలు తగినంతగా ఉన్నాయా లేదా, పారిశుధ్య పరిస్థితి ఎలా ఉందో, టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా జరుగుతోందా లేదా అన్న విషయాలను పరిశీలించారు. బస్టాండ్లో ఫ్యాన్లు సక్రమంగా పనిచేయాలనీ, త్రాగునీటి సదుపాయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా, అవసరమైతే అదనపు బస్సులు నడపాలని, రాత్రి వేళల్లో కూడా సేవలను బలోపేతం చేయాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు.

# అరటి తోటలో దొంగలు పడ్డారు

మహానంది,ఫిబ్రవరి11,మనంన్యూస్ః మహానంది మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన బొగ్గు రమేష్ అరటి తోటలో ఉన్న గెలలను గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లినట్లు బాధితుడు బుధవారం తెలిపారు. గత రెండు రోజుల క్రితం తన పొలంలో దాదాపు 70 నుండి వంద అరటి గెలలను తీసుకెళ్లారని తెలిపారు. జమాలయ దర్గా ప్రాంతంలో ఉన్న అరటి తోటల్లో గత కొంతకాలంగా అరటి గెలలు దొంగలు ఎత్తుకెళ్తున్నారని రైతులు వాపోతున్నారు.



## నంద్యాలకు బయలుదేరిన ఉత్సవా మూర్తులు



మహానంది, ఫిబ్రవరి11,మనంన్యూస్ః మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల సందర్బంగా నంద్యాలలో కొలువు తీరిన బ్రహ్మనందీశ్వర స్వామివారిని ఆహ్వానించేందుకు బుధవారం శ్రీకామేశ్వరీ దేవి సమేత మహానందీశ్వర స్వామివార్ల ఉత్సవ విగ్రహాలు బయలుదేరాయి. ఈ నెల 13నుండి బ్రహ్మో ఉత్సవాలు ప్రారంభం కానుండటంతో స్వామి అమ్మవార్ల కల్యాణానికి పెళ్ళిపెద్దగా ఆహ్వానించేందుకు వెళ్లినట్లు వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.ఈఓ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక అలంకరణ చేసిన పల్లకిలో ఆశీనులుగా చేసి పూజలు నిర్వహించారు.అనంతరంబందోబస్తు మధ్య గ్రామాలలో పూజలందుకుంటు నంద్యాలకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో అర్చకులు,సూపర్డెన్స్ సుబ్బారెడ్డి, నిలకంటేశ్వర రాజు, టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



శ్రీశైలం/నంద్యాల, ఫిబ్రవరి 11మనం న్యూస్ః మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలానికి నడకదారిన భారీగా తరలివస్తున్న భక్తులకు అందిస్తున్న వైద్య సేవలపై నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి బుధవారం శ్రీశైలంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నడకదారిన పాదయాత్ర ద్వారా చేరుకున్న భక్తులకు అందిస్తున్న వైద్య చికిత్సలు, అత్యవసర సేవలు, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సదుపాయాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు మరియు అస్వస్థతకు గురైన భక్తుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యక్షంగా ఆరా తీశారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో కల్పించిన పడకల సదుపాయం, తాగునీటి ఏర్పాటు, విశ్రాంతి గదులు, శుభ్రత నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఔషధాల లభ్యత, అత్యవసర మందుల నిల్వలు, అవసరమైన వైద్య పరికరాల అందుబాటు పరిస్థితిపై వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తినా వెంటనే స్పందించేలా సిద్ధంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది హాజరు, డ్యూటీ చార్ట్, రోగుల నమోదు విధానం తదితర పరిపాలనా అంశాలను కూడా కలెక్టర్ సమీక్షించారు. భక్తులకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని స్పష్టం చేశారు. సేవలలో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగించాలని వైద్యాధికారులకు ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి భక్తుడికి అవసరమైన వైద్య సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పాదయాత్ర ద్వారా వచ్చే భక్తుల కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు.

# సామాన్య భక్తులకు పెద్దపీట

- ఆర్డీఓ విశ్వనాద్



మహానంది, ఫిబ్రవరి11,మనంన్యూస్ః మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల సందర్బంగా విచ్చేసే సామాన్య భక్తులకు పెద్దపీట వేయనున్నట్లు ఆర్డీఓ విశ్వనాద్ తెలిపారు. బుధవారం మహానంది లోని పొచాబ్రహ్మనంద రెడ్డి విశ్రాంతి భవనంలో మహానంది దేవస్థానం ఈఓ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో రెండవ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆర్డీఓ తో పాటు నంద్యాల మున్సిపల్ కమిషనర్ సెషన్న, ఐ పి ఎస్ అధికారి, డిఎస్పీ మంద జావళి లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఉత్సవాల సందర్బంగా మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.డి ఎస్ పి జావళి మాట్లాడుతూ వంద మంది పోలీస్ సిబ్బందితో ఉత్సవాలలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా నిఘా వుంచుతామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పారిశుధ్య పనులు చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈఓ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ క్షేత్రానికి వచ్చే బక్తులకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్బంగా మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. క్యూ లైన్ లలో భక్తులకు మంచినీరు, బిస్కెట్లు, పాలు అందిస్తామని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు ప్రత్యేక దర్శనం కల్పిస్తామని తెలిపారు. అలాగే ఉచిత ప్రసాదం అందజేస్తామన్నారు. ఆర్డీఓ ఆదేశాల ప్రకారం లింగోద్ భవ సమయంలో ముందస్తుగా నిర్ణయించిన వారిని మాత్రమే అనుమతినిస్తామని తెలిపారు. విఐపి దర్శనాలు రద్దు చేస్తామని తెలిపారు. భక్తులకోసం ఆలయ పరిసర ప్రాంతాలలో వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ప్రసాదాలను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఈఓ మధు, తహశీల్దార్ రమాదేవి, ఎంపిడిఓ మహమ్మద్ దౌలా,ఇంటిలిజెన్స్ డి ఎస్ పి వెంకటేశ్వర్లు, రూరల్ సి ఐ శ్రీనివాసరెడ్డి, ఎస్ ఐ రామ్మోహన్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, డి ఆర్ ఓ హైమావతి,సూపర్డెన్స్ శశిధర్ రెడ్డి, నిలఖంటేశ్వర రాజు, సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్తల మధ్య మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు



మంత్రాలయం , ఫిబ్రవరి 11మనం న్యూస్ః మండల కేంద్రమైన మంత్రాలయం లో టీడీపీ యువ నాయకులు , మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు మంత్రాలయం టీడీపీ పట్టణ అధ్యక్షులు వరదరాజు , టీడీపీ మండలాధక్ష్యులు ఎస్ఎం గోపాల్ రెడ్డి అధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాఘువేంద్ర కూడలిలో టీడీపీ నాయకులు మధ్య కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని , బాణ సంచ కాల్చూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల సెక్రటరీ కమ్మసాలి నరసింహ , ఎంపిటిసి బోయ వెంకటేష్ , సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి , సొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప , క్లస్టర్ ఇన్చార్జ్ బెస్త పవన్ కుమార్ , సూగురు బాస్కర్ రెడ్డి , బావిగడ్డ రాఘన్న , మద్ది రాఘువేంద్ర , మద్ది శివ కుమార్ , వగరూర్ పవన్ కుమార్ , లింగప్ప , గోపాల్ రెడ్డి , డేవిడ్ , మండల నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల లడ్డూపై కూటమి ప్రభుత్వ అసత్యప్రచారం సరికాదు



తుగ్గలి, ఫిబ్రవరి 11 (మనం న్యూస్ )ః తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్ర లడ్డూ ప్రసాదంపై కూటమి ప్రభుత్వం కావాలనే చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని వైఎస్ఆర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్, వైసిపీ ఎస్టీ జోనల్ అధ్యక్షులు నారాయణ నాయక్, వైసిపీ మేధావులు ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాతన మోహన్ రెడ్డి, ఆర్టీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, ఐటి వింగ్ తాలూకా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సేవాదల్ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు అట్ల గోపాల్ రెడ్డి లు తీవ్రంగా ఖండించారు. బుధవారం పాత్రికేయులతో వైఎస్ఆర్సిపి నేతలు మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువైన తిరుమల లడ్డూ ప్రసాదంపై అబద్ధపు ఆరోపణలు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.తిరుమల లడ్డూ తయారీ పూర్తిగా సంప్రదాయాలు, శాస్త్రోక్త విధానాలు, అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో జరుగుతుందని, ఈ విషయం దేశమంతా తెలుసునాని వారు స్పష్టం చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాలతో ఏర్పాటైన సీబీఐ సిట్ అన్ని కోణాల్లో విచారణ చేసి లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో ఎలాంటి జంతు కొవ్వు లేదని స్పష్టంగా క్లీన్ చిట్ ఇచ్చిందన్నారు.ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా కావాలనే అసత్య ప్రచారం చేయడం భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీయడమేనని వారు పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం వెంటనే ఈ అసత్య ప్రచారాన్ని నిలిపివేసి, తిరుమల తిరుపతి దేవస్థానంపై, స్వామివారి ప్రసాదంపై ఉన్న అపార విశ్వాసాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు.లేకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రామాంజనేయులు, ఈశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,చంద్ బాషా,సయ్యద్ ఉసెన్ బాషా,గోవర్ధన్ రెడ్డి,సత్యప్ప,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు



కౌతాళం,ఫిబ్రవరి 11 మనం న్యూస్ః బుధవారం మంత్రాలయం నియోజకవర్గం తెదేపా ఇంచార్జి రాఘువేంద్ర రెడ్డి సోదరులు మంచాల సొసైటీ బ్యాంకు చైర్మన్ రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు కౌతాళం తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు ముఖ్య నాయకులు.

ఈ కార్యక్రమంలోసొసైటీ బ్యాంకు చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు,టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్, యువ నాయకులు సతీష్ నాయుడు మండల అధ్యక్షులు సురేష్ నాయుడు పట్టణ అధ్యక్షులు డా'రాజానందు,రంగయ్య,ముకన్న, గిరి, చంద్రప్ప గౌడ్, గొట్టయ్య, లింగన్న, జె.రమేష్ ,శుభన్, మహాదేవ, కృష్ణ, తయన్న, కకమ్ రామాంజినేయులు,నభిసాబ్ లింగేష్,నాగరాజు మొదలగు తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది

## ప్రముఖ పండితుల మధ్య శ్రీ మన్ న్యాయసుధ పరీక్షలు



మంత్రాలయం , ఫిబ్రవరి 11,మనం న్యూస్ః ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో సంస్కృత ప్రముఖ పండితుల మధ్య శ్రీ మన్ న్యాయసుధ గ్రంథం పై విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. బుధవారం స్థానిక శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో 7వ బ్యాచ్ కి చెందిన శ్రీమాన్యయసుధ గ్రంథం పై విద్యార్థుల పరీక్ష ప్రారంభమయ్యాయి. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం నిర్వహణలో ఉన్న శ్రీ గురుసార్వభౌమ సంస్కృత విద్యాపీఠంలోని విద్యార్థులకు పోటీ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ద్వారా దీప ప్రజ్వలనతో పరీక్షను లాంఛనంగా ప్రారంభించారు. పీఠాధిపతులు శ్రీ సుబుధేంద్ర తీర్థులతో పాటు కర్ణాటక రాష్ట్రంలోని శ్రీ వ్యాసరాజ మఠం పీఠాధిపతులుశ్రీ విద్యాశ్రీశ తీర్థ స్వామీజీ సమక్షంలో విద్యార్థులు చిచోలి శ్రీ వత్స, శ్రీనిధి, కె సుబోధ దేశాయ్ అచ్యుత, బాలసుబ్రహ్మణ్యం, సుధన్వ కె. సుతేజ, హెచ్. హర్షవర్ధన్ లకు పరీక్షలు నిర్వహించగా వివిధ ప్రాంతాల నుంచి పండితులు హాజరయ్యారు.

## గుమ్మనూరు జయరాంను విమర్శించే అర్హత వైసీపీ నాయకులు లేదు

- టీడీపీ మండలాధక్ష్యులు ఎస్ఎం గోపాల్ రెడ్డి



మంత్రాలయ , ఫిబ్రవరి 11,మనం న్యూస్ః గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను విమర్శించే అర్హత మంత్రాలయం వైసీపీ నాయకులకు లేదని మంత్రాలయం టీడీపీ మండలాధక్ష్యులు ఎస్ ఎం గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మంత్రాలయం లో జరిగిన మంచాల సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణ రెడ్డి జన్మదిన వేడుకలు. ముఖ్య అతిథిగా విచ్చేసారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమల లడ్డూ కల్తీ విషయంలో వైఎస్సార్ సీపీ పార్టీ మోసం చేసినది దానిని వెంకటేశ్వరస్వామి క్షమించడని అన్నారు. కల్తీ లడ్డూ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మా నాయకులు పై లేనిపోని ఆరోపణలు మంచికాదన్నారు.

గుమ్మనూరు జయరాం వైసీపీ పార్టీ విధానాలు నచ్చక టీడీపీ లో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుంభమహోత్సవంలో పాల్గొన్న టీడీపీ నాయకులు



కౌతాళం, ఫిబ్రవరి 11 మనం న్యూస్ః బుధవారం రోజున కౌతాళం మండలం దమ్ములదిన్నె గ్రామంలో ఘనంగా మరికంబాదేవి కుంభమహోత్సవం కార్యక్రమంలో ఆ గ్రామ తెదేపా కుటుంబ సభ్యులు ఆహ్వానం మేరకు పాల్గొని ఆలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండి రైతన్నలు సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కొనసాగాలని కోరాడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈరన్న స్వామి మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శివ మోహన్ రెడ్డి,చెన్న బసప్ప,కొట్రేష్ గౌడ్,రమేష్ గౌడ్,వెంకట్ రెడ్డి,కురుగోడు,సిద్దు మొదలగు తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## దేవాలయానికి విరాళం అందజేసిన మాజీ టీటీడీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు



కౌతాళం, ఫిబ్రవరి 11 మనం న్యూస్ ః దేవాలయానికి విరాళం అందజేసిన టీటీడీ మాజీ ట్రేస్ట్ బోర్డు సభ్యులు అయినా వై.సీతారామ రెడ్డి మండల కేంద్రమైన కౌతాళంలో శివప్ప నగర్ లో ఎరుకల కుల దైవమైన కోరువ అంజమ్మ దేవి దేవాలయానికి కౌతాళం మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి సహకారంతో మరియు తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వై.సీతారామ రెడ్డి వెంటనే 25 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి,ఉపసర్పంచ్ సక్రి తిక్కయ్య, హై స్కూల్ మాజీ చైర్మన్ వడ్డే రామ,మండల నాయకులకు సత్యప్ప స్వామి, రాజనగర్ క్యాంప్ వెంకటరామరాజు, వార్డ్ మెంబర్ రామకృష్ణ,సమ్మద్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లేడీస్ హాస్టల్ చీఫ్ వార్డెన్ గా ఆచార్య ఆశాలత నియామకం

విశాఖపట్నం, మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 10: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆరట్స్ కామర్స్ కళాశాల బాలికల హాస్టల్ (మహారాణిపేట) చీఫ్ వార్డెన్ గా ఎకనామిక్స్ విభాగం ఆచార్యులు డి. ఆశాలత నియమితులయ్యారు. బుధవారం ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులను ఆచార్య ఆశాలత స్వీకరించారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన వాతావరణంలో, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించే విధంగా నిరంతర పర్యవేక్షణతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జాలాది రవి పాల్గొన్నారు. అనంతరం ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, పలువురు ఆచార్యులు ఆచార్య ఆశాలతను అభినందించారు

# మమితా బైజు కొత్త సినిమా.. నిర్మాతగా మారిన స్టార్ హీరో



నటి మమితా బైజు క్రేజ్ ఇప్పుడు మామూలుగా లేదు. పదహారేళ్ల ప్రాయంలోనే నటిగా చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ మలయాళీ ముద్దుగుమ్మ గత ఎనిమిదేళ్లగా మలయాళం, తమిళ భాషల్లో వరుస అవకాశాలను అందుకుంటూ సక్సెస్ రేట్ ను పెంచుకుంటూ పోతున్నారు. తాజాగా సూర్యకు జంటగా నటిస్తున్న చిత్రంతో తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు. తను నటించిన మలయాళం చిత్రం ప్రేమలు మాలీవుడ్ లోనే కాకుండా కోలీవుడ్, టాలీవుడ్ ల్లోనూ అనువాదమై మంచి విజయాన్ని అందుకుంది. ఆ తరువాత రెబల్ చిత్రంతో జీవీ.ప్రకాష్ కుమార్ కు జంటగా కోలీవుడ్ కు పరిచయమైన బ్యూటీ ఆ చిత్రం ఆశించిన విజయాన్ని సాధించకపోయినా, ప్రదీప్ రంగనాథన్ కు జంటగా నటించిన డ్యూడ్ చిత్రం తమిళం, తెలుగు భాషల్లో మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా విజయ్ కథానాయకుడుగా నటించిన జననాయకన్ చిత్రంలోనూ మమితా బైజు కీ రోల్ చేశారు. కాగా ప్రస్తుతం ధనుష్ సరసన నటిస్తున్న కారా చిత్రాన్ని కూడా పూర్తి చేశారు. అదేవిధంగా బెత్లెహేమ్ కుడుంబ అనే మలయాళం చిత్రంలోని నటిస్తూ బిజీగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దర్శక, నటుడు ప్రదీప్ రంగనాథన్ తాజా చిత్రంలో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తాజా సమాచారం.

అయితే ఈ చిత్రంలో ఆయనకు జంటగా కాకుండా ఆయన నిర్మించనున్న చిత్రంలో మమితా బైజు నాయకిగా నటించడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. చాలామంది నటుల మాదిరిగానే ప్రదీప్ రంగనాథన్ కూడా నిర్మాతగా మారిపోతున్నారు. ఈ చిత్రానికి ఆయన అసోసియేట్ డైరెక్టర్ ను దర్శకుడిగా పరిచయం చేయబోతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన పూర్తి వివరాలుతో త్వరలో వెలువడే అవకాశం ఉంది.

## టీ20 ప్రపంచ కప్..
# ఐర్లాండ్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం




టీ20 ప్రపంచ కప్ 2026లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. ఐర్లాండ్తో జరిగిన తమ తొలి మ్యాచ్ లో 67 పరుగుల తేడాతో ఆసీస్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో ఐర్లాండ్ 16.5 ఓవర్లలో 115 పరుగులకే ఆలౌటైంది. జార్జ్ డాక్రెల్ (41; 29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్ లు) టాప్ స్కోరర్. లోర్కాన్ టక్కర్ (24), రాస్ అడైర్ (12), మార్క్ అడైర్ (12) పరుగులు చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఎల్లిస్ 4, ఆడమ్ జంపా 4, కునెమన్ ఒక వికెట్ పడగొట్టారు.

టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆసీస్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 182 పరుగులు చేసింది. మార్కస్ స్టొయినిస్ (45; 29 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్), జోష్ ఇంగ్లిస్ (37; 17 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), రెన్ షా (37; 33 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు. దూకుడుగా ఆడిన కామెరూన్ గ్రీన్ (21; 11 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్స్ లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. ట్రావిస్ హెడ్ (6), గ్లెన్ మ్యాక్స్ వెల్ (9) విఫలమయ్యారు. కూపర్ కొన్నోలీ (11₹), బార్ట్ లెట్ (11₹) పరుగులు చేశారు. ఐర్లాండ్ బౌలర్లలో మార్క్ అడైర్ 2, మాథ్యూ హంఫ్రీస్, జార్జ్ డాక్రెల్, హ్యారీ టెక్టర్ తలో వికెట్ తీశారు.



# చరిత్రలో ఇప్పటివరకు జరిగిన 'డబుల్ సూపర్ ఓవర్' సమరాలు ఇవే..!

టీ20 ప్రపంచకప్ 2026లో ఇవాళ (ఫిబ్రవరి 11) ఓ చరిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. ప్రపంచకప్ చరిత్రలోనే తొలిసారి ఓ మ్యాచ్ డబుల్ సూపర్ ఓవర్ వరకు వెళ్లింది. ఈ మ్యాచ్ లో గెలుపు కోసం సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ కొదమ సింహాల్లా పోరాడాయి.

రెగ్యులర్ మ్యాచ్ లో ఇరు జట్ల స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్కు దారి తీసింది. సూపర్ ఓవర్ లోనూ స్కోర్లు సమం కావడంతో రెండో సూపర్ ఓవర్ అనివార్యమైంది. ఇక్కడ కూడా గెలుపు కోసం ఇరు జట్లు చివరి బంతి వరకు వేచి చూశాయి.

అంతిమంగా సౌతాఫ్రికా చివరి బంతికి (రెండో సూపర్ ఓవర్) గెలుపు ఖరారు చేసుకొని విజేతగా నిలిచింది. ఒకవేళ ఈ సూపర్ ఓవర్ లో కూడా స్కోర్లు సమమై ఉంటే, మ్యాచ్ మూడో సూపర్ కు కూడా వెళ్లేది.

# 'స్వయంభు' టీజర్‌తో నిఖిల్ సిద్ధార్థ్ సంచలనం!


యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ లీడ్ రోల్ లో నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా చిత్రం 'స్వయంభు' ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ హైప్ క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని భరత్ కృష్ణమాచారి డైరెక్ట్ చేస్తుండగా భారీ బడ్జెత్ తో ఈ సినిమాను విజువల్ వండర్ గా రూపొందిస్తున్నారు. ఇక ఈ సినిమా నుండి తాజాగా టీజర్ ను రిలీజ్ చేశారు మేకర్స్. 'స్వయంభు' టీజర్ ఆద్యంతం స్టన్నింగ్ విజువల్స్ తో అదిరిపోయే విధంగా కట్ చేశారు. భారీ యాక్షన్ సీక్వెన్స్ లు ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లనున్నట్లు ఈ టీజర్ చూస్తే అర్థమవుతోంది. ఇక జానపద కథాంశంగా తెరకెక్కిన



ఈ సినిమాలో నిఖిల్ తన బెస్ట్ పెర్ఫార్మెన్స్ ను ఇవ్వనున్నాడు. అదిరిపోయే వార్ ఎపిసోడ్స్, ఆకట్టుకునే గ్రాఫిక్స్ తో ఈ సినిమా ప్రేక్షకులకు అదిరిపోయే ట్రీట్ ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ టీజర్ లో కొన్ని ఇంట్రెస్టింగ్ డైలాగులు కూడా ఆకట్టుకుంటున్నాయి. కేవలం హీరో మాత్రమే కాకుండా మిగతా నటీనటులు కూడా ప్రాధాన్యం ఉన్న పాత్రలు చేస్తున్నారు. వారి నుంచి కూడా కొన్ని డైలాగులు రావడం విశేషం.

సంయుక్త మీనన్, నభా నటేష్, సుబ్బరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. భారీ క్యాస్టింగ్ తో ఈ సినిమా ప్రేక్షకులను థ్రిల్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక రవి బస్రూర్ అందించిన స్టన్నింగ్ మ్యూజిక్ ఈ సినిమాకు మేజర్ అసెట్ గా నిలవబోతుంది. సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ ఈ సినిమాను గ్రాండియర్ గా చూపెట్టనుంది. ఈ సినిమాను ఠాగూర్ మధు సమర్పణలో భువన్, శ్రీకర్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' సెకండ్ సింగిల్.. సెలబ్రేషన్ మోడ్‌లో హరీష్ శంకర్, దేవిశ్రీ, చంద్రబోస్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు 2026 మార్చి నెల ఎంతో స్పెషల్ కానుంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న మాస్ యాక్షన్ డ్రామా 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రపంచవ్యాప్తంగా మార్చి 26న థియేటర్లలో సందడి చేయనుంది. 'గబ్బర్ సింగ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్లను వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగా ఆస్కార్ విజేత చంద్రబోస్ సాహిత్యం అందించిన, దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన రెండో సాంగ్ ను విడుదల చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. 'ఆరా ఆఫ్ ఉస్తాద్' పేరుతో రానున్న ఈ పాట హై-ఎనర్జీతో సాగుతుందని చిత్ర బృందం పేర్కొంది. దీనికి సంబంధించి హరీష్ శంకర్, చంద్రబోస్ కలిసి దేవిశ్రీని ఎత్తుకున్న ఫోటో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాపై ఉన్న క్రేజ్ దృష్ట్యా, రాబోయే రోజుల్లో మరిన్ని అప్డేట్స్ ఇచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



# రష్మిక బాటలో రుక్మిణి..

కన్నడ భామలకు టాలీవుడ్ లో ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. రష్మిక మందన్న ఇక్కడ స్టార్ గా ఎదిగి, నేషనల్ క్రష్ గా పేరు తెచ్చుకోవడంలో తెలుగు ఇండస్ట్రీలో కీలక పాత్ర పోషించింది. అయితే, మాతృభాష కంటే తెలుగు సినిమాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందన్న నెపంతో కన్నడ ప్రేక్షకులు ఆమెను సామాజిక మాధ్యమాల్లో తరచూ టార్గెట్ చేస్తూనే ఉంటారు. ఈ ప్రతికూలతలను ఎదుర్కొంటూనే రష్మిక తన కెరీర్ ను విజయవంతంగా మలుచుకుంది. ఇప్పుడు అదే బాటలో రుక్మిణి వసంత్ కూడా కనిపిస్తోంది. 'సప్త సాగరాలు దాటి' సినిమాతో పాపులర్ అయిన రుక్మిణి, ప్రస్తుతం ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాలో ఛాన్స్ కొట్టేసి అందరి దృష్టిని ఆకర్షించింది. మరోవైపు 'కాంతార చాప్టర్ 1'తో కన్నడలోనూ స్టార్ హోదాను దక్కించుకుంది. తెలుగులో ఆమెకు పెరుగుతున్న డిమాండ్ చూస్తుంటే, త్వరలోనే ఆమె టాలీవుడ్ లో టాప్ లీగ్ హీరోయిన్ గా మారడం ఖాయంగా కనిపిస్తోంది.

టాలీవుడ్ ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్ ను శాసిస్తుండటంతో, ఇక్కడ గుర్తింపు వస్తే బాలీవుడ్ ఆఫర్లు కూడా సులువుగా వస్తాయి. ఈ క్రమంలో రుక్మిణి కూడా రష్మికలాగే తెలుగు సినిమాలకే మొగ్గు చూపుతుందా లేక కన్నడ చిత్రాలను బ్యాలెన్స్ చేస్తుందా అనేది చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ ఆమె కూడా కన్నడను విస్మరిస్తే, అక్కడి ప్రేక్షకుల నుండి విమర్శలు తప్పవని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.



# డాన్స్‌లో సెన్సేషన్.. చదువులో గ్రాడ్యుయేషన్

టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల తన అందంతో పాటు అభినయం, డ్యాన్స్ స్టెప్పులతో తనకంటూ ఓ ప్రత్యేక బ్రాండ్ క్రియేట్ చేసుకుంది. అయితే, ఆమె ఇప్పుడు తన జీవితంలో ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకుంది. వెండితెరపై వరుస సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు తాను చదువుకుంటున్న మెడిసిన్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి ఆఆఖి పట్టా అందుకుంది.

సినిమా షూటింగులు, డ్యాన్స్ ప్రాక్టీస్ వంటి బిజీ షెడ్యూల్స్ మధ్య కూడా చదువును ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా ఆమె డాక్టర్ గా పట్టా పొందడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. దీనికి సంబంధించిన ఆమె గ్రాడ్యుయేషన్ ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

శ్రీలీల డాక్టర్ పట్టా అందుకోవడంతో ఆమె అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సినిమాల్లో బిజీగా ఉంటూ కూడా ఆమె డాక్టర్ పూర్తి చేయడం నిజంగా అభినందనీయం అంటూ వారు కామెంట్స్ చేస్తున్నారు.

# 'పెద్ది' రెండో సాంగ్ ఆలస్యం? ఫ్యాన్స్‌కి నిరాశేనా!?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న భారీ చిత్రమే పెద్ది. మల్టీ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో రామ్ చరణ్ ఇంటెన్స్ రోల్ చేస్తున్నాడు. ఇక ఈ సినిమా నుంచి ఆల్రెడీ వచ్చిన మొదటి పాట చికిరి చికిరి 250 మిలియన్ కి పైగా వ్యూస్ ని సొంతం చేసుకొని బిగ్గెస్ట్ చార్ట్ బస్టర్ అయ్యింది. ఇక ఈ సాంగ్ తర్వాత రెండో సాంగ్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి రీసెంట్ గా మేకర్స్ చిన్న హింట్స్ ఇస్తూ వస్తున్నారు. అయితే ఈ వాలెంటైన్స్ డే కానుకగా రెండో పాట రావచ్చు అనే బజ్ వినిపించింది కానీ లేటెస్ట్ గా మాత్రం ఈ రెండో సాంగ్ మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. సో ఇది నిజం అయితే ఫ్యాన్స్ కి మరింత నిరాశ తప్పదని అనుకోవాలి. మరి దీనిపై అధికారిక క్లారిటీ ఏమన్నా వస్తుందేమో చూడాలి. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అలాగే వృద్ధి సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.



# రూల్ ఏదైనా.. నేషనల్ లెవెల్లో మోగుతున్న బన్నీ నామ స్మరణ!



మన టాలీవుడ్ సినిమా నుంచి పాన్ ఇండియా లెవెల్లో బాక్సాఫీస్ ని రూల్ చేసే రేంజ్ కి ఎదిగిన హీరోస్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్కూడా ఒకరు. మరి ఎలాంటి రాజమౌళి బ్రాండ్ లేకుండా బన్నీ తనకున్న పాన్ ఇండియా క్రేజ్ ని తానే టెస్ట్ చేసుకొని మరీ పుష్ప 2 తో ప్రూవ్ చేసుకోవడం జరిగింది.

అయితే బన్నీ విషయంలో చాలానే తతంగం ఎప్పుడూ ఏదొక రకంగా నడుస్తూనే ఉంటుంది. అలా లేటెస్ట్ గా తన 42 రూల్స్ అంటూ ఓ పెద్ద లిస్ట్ తో సోషల్ మీడియా నిన్నటి నుంచి ఊగిపోతోంది. అయితే అలాంటివి ఏమి లేవని బన్నీ టీం క్లారిటీ ఇవ్వడం, ఇంకా అనేకమంది తన సహ నటులు కూడా చెప్పడం జరిగింది.

కానీ ఇక్క మ్యాటర్ ఏదైనప్పటికీ మాత్రం ప్రస్తుతం నేషనల్ లెవెల్లో మాత్రం అల్లు అర్జున్ నామ స్మరణ ఒక్కటే ఎక్కువగా వినిపిస్తుంది అని చెప్పి తీరాలి. కేవలం సోషల్ మీడియాకే పరిమితం కాకుండా నేషనల్ మీడియాలలో సైతం బన్నీ కోసమే చర్చ నడుస్తుంది. మరి ఇదంతా ఎక్కడ వరకు వెళ్లి ఆగుతుందో చూడాలి మరి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No:3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.